SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 17—11—1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 323 6 పుటలు 18 పైసలు

బ్యాంకుపరపతినిబిగించడంద్వారాధరలఅదుపుకనుప్రభుత్వంవృథా

ఉత్పత్తిని అధికం చేస్తూ, కొన్ని రకాల వస్తువులపై కంట్రోళ్లను అవకాశం

లోక్‌సభలో చవాన్ ప్రకటన: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 16:

చట్టాన్యాయాలు, మానవులు వాణిజ్యం సరకుల నిల్వల కార్యకలాపాలకు బ్యాంకుల పరపతి సౌకర్యాలపై ఆంక్షలు విధి చడం జరగుతుందని ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

నిన్న తాను రిజర్వు బ్యాంకు గవర్నర్‌తో సుదీర్ఘమైన చర్చలు జరిపానని, ఉత్పాదక కార్యక్రమాలు తప్ప, మిగతా వాణిజ్యం, నిల్వల కార్యకలాపాలకు సరైన సౌకర్యాలపై గట్టి అదుపు విధించాలని నిర్ణయించడం జరిగిందని ఆయన చెప్పారు.

ధరల పెరుగుదల, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై శ్రీ ఎ. బి. వాజపాయి (జనసంఘం), ఇంద్రజిత్‌గుప్తా (సి.పి.ఐ.) తదితరులు లేవదీసిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఆర్థికమంత్రి పైవిధంగా అన్నారు.

ధరల పెరుగుదలవట్ల సభ్యుల ఆందోళనలో శ్రీ చవాన్ పాలుపంచుకుంటూ, పరపతి విధానం, ఉత్పత్తి, కొన్ని వస్తువులపై అదుపు అనే మూడు అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తున్నదని వివరించారు.

సావధాన తీర్మానానికి ప్రభుత్వం ప్రధాన సమాధానాన్ని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ చదివారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొన్న దీర్ఘకాలిక, స్వల్పకాలిక చర్యలను ఇందులో వివరిస్తూ, రానున్న మాసాలలో ధరల స్థాయిపై ఈ చర్యల ప్రభావం తగినంతగా వుండగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

పరపతి విధానంపై ఆర్థిక మంత్రిత్వ శాఖకు, ప్రణాళికా సంఘానికి మధ్య విభేదాలు లేవని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవాన్ తెలియజేశారు.

ప్రణాళికేతర వ్యయంపై అదుపు, అదనపు వనరుల సమీకరణ, కంట్రోళ్లను పటిష్టం చేయడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలవల్లనే రానున్నమాసాలలోధరలస్థాయిపై నుర్పష్టమైన ప్రభావంపుండగలదని పంత్రి శ్రీ గణేష్ తమ ప్రకటనలో హామీ ఇచ్చారు.

ప్రభుత్వంవద్ద 75 లక్షల టన్నుల మేరకు నిల్వలు వుండడంలో ఆహార ధాన్యాల ధరల పెరుగుదల అంత అధికంగా లేకపోవడం వట్ల మంత్రి కొంత సంతృప్తి వ్యక్తపరిచారు.

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను ప్రణాళికేతర వ్యయం తగ్గించడం ద్వారాను, అదనపు వనరులు సేకరించడం ద్వారాను బంగ్లాదేశ్ శరణార్థులపై వ్యయాన్ని భరించడానికి చర్యలు తీసుకొనబడుతున్నవని శ్రీ గణేష్ చెప్పారు.

ఈ ఏడాది మే నెలభరు నుంచి అక్టోబర్ నెలాఖరువుమధ్య లోకు ధరల సూచి 4.1 శాతం పెరిగిందని, వినియోగ ధరల సూచి మేలో 224 వుండగా సెప్టెంబర్‌నాటికి 238 కి పెరిగిందని శ్రీ గణేష్ చెప్పారు.

సంవత్సర క్రితం రిస్థితితో పోల్చుకుంటే టాకు ధరల సూచి మొత్తంమీద 4.6 శాతం పెరగగా, అక్టోబర్‌లో ఇది కొంత తగ్గుదల చూపిందని ఆయన అన్నారు.

ధరల పెరుగుదల అనే క్లిష్ట సమస్య పరిష్కారానికి అన్ని పార్టీల సభ్యులు సహకరించవలసిందిగా ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కారానికి నిర్విరామ కృషి, గౌరవ సభ్యుల సహకారం అవసరమని ఆయన అన్నారు.

ధరల అదుపునకు అక్రమ నిల్వదారులు, చట్టా వ్యాపారస్థుల సమస్య పరిష్కారానికి వినియోగదారుల ప్రతిఘటనోద్యమం సాగించాలన్న అభిప్రాయం తాను లోగడ వ్యక్తపరచానని, ఈ ఉద్యమం అహింసాయుతంగా వుండాలని ఆర్థికమంత్రి వివరించారు.

శ్రీ గణేష్ తమ ప్రసంగంలో, కనీస ధాన్యాల ఉత్పత్తి అవసరాలు తీర్చేందుకు అనుగుణంగా లేదని, మానెగింజలు, శాకమానెల ధరలు కూడా పెరిగినవని, ఉత్పత్తి తక్కువ కారణంగా బెల్లం ధర కూడా పెరిగిందని చెప్పారు.

చెరకుసంటవిస్తీర్ణంతగ్గి, 1971—72లో చక్కెర ఉత్పత్తి తగ్గగలదనే భావంతో చక్కెర ధరలు పెరిగినవన్నారు.

బంగ్లా శరణార్థుల సహాయ నిధులు

అంచనాలు : వాగ్దానాలు

న్యూఢిల్లీ, నవంబరు 16 : భారతీలో బంగ్లాదేశ్ శరణార్థుల కింద ఖర్చు 1971—72 సంవత్సరంలో రు 525 కోట్లగా ఉంటుందని భారత సహాయక బృందం దేశాలు అంచనా వేశాయి. కాని మొత్తం రు 133 కోట్లు సహాయం చేయడానికి మాత్రమే వాగ్దానం చేశాయి.

ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో డాక్టర్ కురియన్ ప్రశ్నకు సమాధానమిస్తూ గత నెలలో ఈ సహాయక బృందం దేశాల పారిస్‌లో సమావేశమైన తరువాత, కొత్త సహాయపు ప్రకటనలు చేయవలసి ఉందన్నారు. ఈ కొత్త సహాయం విరాళాల రూపంలో ఉండడానికి అదేశాలు అంగీకరించినవన్నారు.

—:o:—

గుప్తధనం పట్టివేత

న్యూఢిల్లీ, నవంబరు 16 : దేశంలో 1969—70 సంవత్సరంలో 95 లక్షల రూపాయల నల్లధనాన్ని, 1970—71లో 1,40 లక్షల రూపాయల నల్లధనాన్నిస్వాధీనపర్చుకొనడం జరిగింది.

ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు రాజ్యసభలో శ్రీ నిరేన్‌ఘోష్ ప్రశ్నకు జవాబుగా ఈ విషయం తెలియజేస్తూ, కొన్ని నోట్లు చలామణీ రద్దు అవసరమని ప్రభుత్వం భావించడం లేదని, తెలిపారు. అయితే పన్నుల ఎగవేతను కనుగొనే కృషిని ప్రభుత్వం నిరంతరం సాగిస్తున్నదని, ఆయన చెప్పారు.

ఫ్రెంచి పార్లమెంటు సభ్యులు శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం నవంబర్ 9వ పారిస్‌లో బోర్బన్ ప్రాసాదంలో విందుచేశారు. ఈ చిత్రంలో ఫ్రెంచిపార్లమెంటు అధ్యక్షుడు శ్రీ ఎ. పెరెఫిట్ (శ్రీమతి గాంధికి ఎడమవైపున) శ్రీమతి గాంధిని చూడవచ్చు.

అగ్రరాజ్యాల సాహసంగా ఐక్యరాజ్య సమితి వినియోగం: చెన్నా రెడ్డి

తైవాన్, కొరియాల నుంచి అమెరికా సేన వైదొలగాలని సూచన: అరబ్బులకు మద్దతు : ప్రపంచ శాంతికి కృషి జరగాలని విజ్ఞప్తి

న్యూయార్క్, నవంబరు 16: తైవాన్‌ను విముక్తి చేయాలని చైనా కృత నిశ్చయంతో కలదని, తైవాన్‌నుంచి అమెరికా సేనలు వైదొలగాలని, అణ్వస్త్రాలులేని దేశాలపట్లగాన నటువంటి అణ్వస్త్ర నిరాయుధీకరణ చర్చలలో తాము పాల్గొనబోమని ఐక్యరాజ్య సమితిని ఇంతవరకు ఒకటి రెండు అగ్ర రాజ్యాలు స్వప్రయోజనాలకు వినియోగించుకొనడానికి ప్రయత్నించినవని ఇకనుంచి అలా జరుగడానికి వీలు లేదని సమితి సర్వ ప్రతినిధిసభలో చైనా ప్రజారిపబ్లిక్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ చియావోకువాన్‌హువా ప్రకటించారు.

చైనా విదేశాంగ శాఖ ఉపమంత్రి సమితిలో ప్రతినిధివర్గ నాయకుడు అయిన శ్రీ చియావోకువాన్—హువా పెకింగ్ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని వివరిస్తూ, ప్రత్యేకంగా నిన్న సుదీర్ఘమైన ప్రకటన చేశారు.

ఆయన ఇంకా—చైనా, కొరియా, తైవాన్, పశ్చిమాసియా, అణ్వస్త్ర నిరాయుధీకరణవంటి సమస్యలపై తమ ప్రభుత్వ విధానాలను వివరీకరించారు. కాని భారత ఉపఖండంలో ప్రస్తుత స్థితిని ప్రస్తావించలేదు.

నిన్నటి సమావేశానికి 131 దేశాల ప్రతినిధులు హాజరైనారు.

ప్రపంచ శాంతిని కాపాడడంలోను దురాక్రమణను ప్రతిఘటించడంలోను ఒక దేశం అంతరంగిక వ్యవహారాలలో మరొక దేశం జోక్యం చేసుకోకుండా వివాదాలపరిష్కారంలోను, వివిధ దేశాలమధ్య మైత్రి, సహకారాలను పెంపొందించడంలోను ఐక్యరాజ్యసమితి తన న్యాయమైన పాత్రను నిర్వహించాలని చైనా కోరుకున్నదని శ్రీ కువాన్‌హువాపేర్కొన్నారు.

చాలాకాలం నుంచి సమితిలో ఒకటో రెండు అగ్రరాజ్యాలు ఈ సంస్థను స్వప్రయోజనాలకు వినియోగించుకున్నవని, సమితి ప్రణాళికకు విరుద్ధంగా ఈ అగ్రరాజ్యాలు అనేక పనులు చేసినవని, ఇలాంటి పరిస్థితి ఇక ముందుకొనసాగరాదని ఆయన అన్నారు.

శ్రీ హువా తన ప్రసంగంలో అమెరికా విధానాలను నిశితంగా విమర్శించారు.

చైనా ప్రతినిధివర్గ నాయకుడు తమ ప్రసంగంలో ఈ క్రింది విషయాలుచెప్పారు.

దక్షిణ కొరియా నుంచి అమెరికా తన సేనలను ఉపసంహరించవలె. రెండు కొరియాలు ఏకం కావాలి.

పశ్చిమాసియాలో పాలస్తీన వాసులను, ఇతర అరబ్ ప్రజలను మేము బలపరుస్తున్నాము. అరబ్‌లకుతెలియకుండ పశ్చిమాసియా సమస్య పై ఎవరు గాని వ్యవహారం నడిపే

(మిగతా 4 వ పేజీలో)

డాక్టర్ గోపాలరెడ్డి కుటుంబానికి కారు ప్రమాదం

ఆస్లో, నవంబరు 16 : యు. ఎ. గవర్నరు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి వకుటుంబంగా కారులో ప్రయాణం చేస్తూ నైనిటాల్ సమీపంలో జీపు ప్రమాదానికి లోను అయినట్టు ఇక్కడికి చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

డాక్టర్ రెడ్డి, ఆయన సతీమణి, కుమార్తె, కారు నడుపుతున్న అటవీ శాఖాధికారికి గాయాలు తగిలినట్టు తెలుస్తున్నది. వీరు ప్రయాణం చేస్తున్న జీపు నైనిటాల్ సమీపంలో 30 అడుగులలోతు అగాధంలో పడిపోయినట్టు వార్త వచ్చింది. కిల్‌బెరి అటవీ శాఖాగాన్ని చూడడానికి గవర్నరు వెడుతున్నారు.

డాక్టర్ రెడ్డి మణికట్టు విరిగినట్టు, మిగిలిన వారికి స్వల్పంగా గాయాలు తగిలినట్టు, వీరందరూ నైనిటాల్‌లోని పంత్ ఆసుపత్రిలో చేరినట్టు వార్త వచ్చింది.

—:o:—

ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీకి చెందిన రెండు శాఖలు ఉత్తరలాల్ గుడాలోను, నీమలగుండు సికిందరాబాద్‌లో ఏర్పడ్డాయి. పార్టీ కార్యదర్శి శ్రీమతి జె. ఈశ్వరీబాయి ఈ సమావేశాలకు అధ్యక్షత వహించారు.

జంతర్ మంతర్ భవనానికి సీళ్లు

పోలీసుల చర్య

న్యూఢిల్లీ, నవంబరు 16 : అవిభక్త కాంగ్రెస్ సంఘం కేంద్ర కార్యాలయంగా జంతర్‌మంతర్ రోడ్డులో వున్న 7 వ నెంబరు భవనానికి సబ్—డివిజినల్ మేజి సీళ్లు వేశారు.

స్టేటు ఉత్తర్వుపై పోలీసులు నేటి రాత్రి

పిజియవాడ-మద్రాస్ రైలు మార్గం విద్యుద్దీకరణ

రైల్వేబోర్డు అనుమతి: వచ్చే ఏడాది పని ప్రారంభం: చీఫ్ ఇంజనీర్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 16 : విజయవాడ—మద్రాసు రైలుమార్గం విద్యుదీకరణకు రైల్వేబోర్డు అంగీకరించి తెలియజేసినట్లు దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ (నిర్మాణ విభాగం) శ్రీ ఎం. ఆర్. రెడ్డి సికింద్రాబాదులోని తమ కార్యాలయంలో నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి మొత్తం ఖర్చు దాదాపు 53 కోట్ల 88 లక్షల రూపాయలు అవుతుందని అంచనావేశారు.

దీని పని వచ్చే సంవత్సరం మొదట్లో ప్రారంభిస్తారని, ఇది పూర్తి కావడానికి మూడు నాలుగు సంవత్సరాలు పడుతుందని శ్రీ రెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డువారు యూనిట్‌కు 9 పైసలు చొప్పున విద్యుత్ సరఫరా చేయడానికి పది సంవత్సరాల కాలానికి ఒక ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు.

ఈ మార్గం విద్యుదీకరణవల్ల కనీసం 58 విద్యుత్ ఇంజనులు అవసరం అవుతాయని, 2470 టన్నుల రాగి, 12500 టన్నుల ఉక్కు, 1160 టన్నుల తుత్తునాగం కావాలని చీఫ్ ఇంజనీర్ చెప్పారు. రాగికి రు. 226 లక్షలు, ఉక్కుకు రు. 2 కోట్లు, తుత్తునాగానికి రు. 140 లక్షలు ఖర్చు అవుతాయని ఆయన వెల్లడించారు.

ఈ పథకంవల్ల 90 మంది సాంకేతిక సిబ్బందికి, దాదాపు నాలుగువేల మంది మూడవ తరగతి ఉద్యోగాలు లభ్యం అవుతాయని, అయితే స్వల్ప తరగతి ఉద్యోగాలకు నూటికి మూడు శాతం ప్రాంతీయులను, మూడవ తరగతి సిబ్బందిలో 90 శాతం ప్రాంతీయులను తీసుకోవడం జరుగుతోందని, శ్రీ రెడ్డి చెప్పారు. సాంకేతిక సిబ్బంది మాత్రం ప్రాంతీయంగా కాక, అనుభవజ్ఞులైన వారిని చేర్చుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్టుకు 875 లక్షల రూపాయల విదేశ మారక ద్రవ్యం అవసరమని మదింపు వేశారు.

జైపూర్, నవంబరు 16 : రాజస్థాన్ మంత్రి వర్గంపై వచ్చిన అవిశ్వాస తీర్మానంపై ఎనిమిది గంటల సేమాన్య చర్చ నేడు శాసన సభలో ప్రారంభమైంది.

విద్యార్థుల సమైక్య పరిమణ

కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 16: ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సంఘం నేడు ఇక్కడ శ్రీ ఎ. వి. రత్నం అధ్యక్షతను సమావేశమై గత 16 రోజులుగా జరుపుతున్న సమ్మెను తక్షణం విరమించి తరగతులకు హాజరు కావలసిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

కొన్ని పత్రికల వార్తపై ప్రధాని ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 16: బంగ్లాదేశ్ సమస్య పరిష్కారం విషయంలో పాకిస్థాన్‌పై దపుత్య స్థాయిలో ఒత్తిడి పర్యవసానం తేలే వరకు భారత దేశం వేచి ఉంటుందని తాను చెప్పలేదని అలా చెప్పినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ప్రధానమంత్రి ఖండించినట్లు తెలిసింది.

ప్రతిపక్ష నాయకులతో సమావేశం జరిగినప్పుడు అందులో ఒకరు ఈ విషయమై కొన్ని పత్రికలలో పడినవార్త నిజమేనా అని అడగ్గా ప్రధానమంత్రి నిజం కాదని పైవిధంగా ఖండించారు. తానిటువంటి ప్రకటన ఏదీ చేయలేదనిరాజకీయ పరిష్కారం కుదుర్చుకోవలసిందిగా ఒకవైపు తాము యాహ్యాఖాన్‌ను ఒత్తిడి పెడుతున్నా మరో వైపు భారత దేశం తనకు వచ్చిన విధంలో వ్యవహరించవచ్చునని పాశ్చాత్య నాయకులే అన్నారని ప్రధాన మంత్రి చెప్పారు.

భారత్, పాక్‌లమధ్య ఉద్రిక్తత నివారణకు బ్రిటన్ కృషి

బొంబాయి నవంబరు 16 : భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతను తగ్గించడానికి బ్రిటన్ ఎంతో ఆసక్తి చూపుతున్నదని, సమితి ద్వారాగాని, కామన్వెల్త్ ద్వారా గాని, లేక స్వయంగా కాని ఈ కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నదని బ్రిటిష్ మంత్రి శ్రీ రిచర్డ్ వుడ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

కామన్వెల్త్ సముచితమైన సాధనాలని, ఉపఖండంలో శాంతి సాధనకు ఈ సంస్థను వినియోగించుకోవచ్చునని ఆయన అన్నారు.

మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలు

క్రొత్తగా చేరువారికి డిసెంబరు 2 నుండి, లోగడ చదివినవారికి డిసెంబరు 18 నుండి క్లాసులు ప్రారంభమగును.

గత సంవత్సరము 47 మందికి సీట్లు వచ్చినవి. వారి నెంబర్లు, పేర్లుగల లిస్టుకు మాకు వ్రాయండి.

1972 మార్చి ప్రీ—యూనివర్సిటీ (ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీలకు) 10వ తరగతి, ఇంటర్ క్లాసులకు శిక్షణ ఇవ్వబడును.

రవి కళాశాల, గుంటూరు—2

ఫోను: 20917, 21192 డైరెక్టర్: C. V. N. ధన్, M. A.









ప్రకటన

వి. వి. సి. డిపాజిట్ స్కీమ్ వారి నవంబరు నెల ఫలితాలు : 1964, 2270, 2363, 1262, 028.

విజయవాడ బాట్లింగ్ కంపెనీ.

ప్రకటన

సంతాంత్రీకరణ దోషము?

వివిధ మత సూత్రాల సంపూర్ణతలో సలగ అడి. చదవండి నిర్ణయించండి. ఉచిత ప్రతులకు వెంటనే వ్రాయండి.

పోస్టుబాక్సు నెం.1588, సికింద్రాబాద్—3

భారత జాతీయ కాంగ్రెస్‌గా గుర్తింపు

లోక్‌సభ సభాపతికి కొత్త కాంగ్రెస్ ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16: కొత్తకాంగ్రెసుకు చెందిన 15 మంది పార్లమెంటు సభ్యులు నిన్న లోక్‌సభ సభాపతి శ్రీ జి. ఎస్ ధిల్లాన్‌ను కలుసుకుని తమదే భారతజాతీయ కాంగ్రెస్‌గా గుర్తించవలసిందిగా కోరారు.

ఈ విషయం తాను పరిశీలించగలనని సభాపతి వారికి హామీఇచ్చినట్లు తెలుస్తున్నది.

నిన్నికల చిహ్నం కేసుపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అనంతరం పార్టీ కార్యదర్శి శ్రీ కృష్ణకాంత్ కూడా ఇదే విధంగా సభాపతికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

NO. SE/ LS/ DCC/JEP/2039/71 Dated 11—11—1971

ఈ క్రింద వివరించిన సామగ్రిని సరఫరా చేయుటకు 7—12—1971 సా. 3 గంటల వరకు సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునికి స్వీకరించబడి అదేరోజు సా. 4 గంటలకు హాజరు కారలచినటెండరర్ల ఎదుట తెరవబడును.

వ. నెం	సామగ్రి వివరము	పరిమాణము	గమ్య స్థలము
1.	ఈ క్రింద పేర్కొన్న వ్యాసము గలిగి 5.5 మీ. నుండి 13.5 మీ. స్టాండర్డు పొడవు గలిగి ఐ. ఎస్. స్పెసిఫికేషన్ 226/62 ప్రకారము టెస్టు చేయబడిన ఎం. ఎస్. రివుంట్సు సరఫరా చేయుట (టెస్టు సర్టిఫికేటును దాఖలు చేయవలెను.)		బిఓఆర్. నర్సీపట్నం
	(ఎ) 16 ఎం. ఎం. వ్యాసము	5 మె.టన్.	రోడ్డు రైల్వేస్టేషన్
	(బి) 12 ఎం. ఎం. వ్యాసము	15 మె.టన్.	(డ. మ. రైల్వే)

లెడ్ స్టాకుల నుండి పై తెలిపిన గమ్య స్థలములకు చేర రేట్లు తెలియ పర్చవలెను.

సరఫరాలో ఆలస్యములకు వారమునకు ½ శాతం వెనాల్టి వంతున గ్యారంటీ యివ్వవలెను.

పై తెలిపిన సామగ్రి సరఫరాచేయు స్థోమతుగలిగిన టెండరర్లు మాత్రమే రేట్లు తెలియపర్చవలెను.

పేమెంటు షరతులు:—సరకు సరియైన కండిషనులో చేరిన 30 రోజులలోగా యివ్వవలసిన ధరలో 90 శాతము చెల్లించబడును. మిగతా 10 శాతము మొత్తం గ్యారంటీ కాలము పూర్తి అయిన పిమ్మట చెల్లించబడును. చెల్లించవలసిన ధరలో 100 శాతమును బ్యాంకుద్వారా బిల్బులన్ ఎక్సేంజి మీద 60 రోజులు క్రెడిట్ అనుమతి చేస్తూ డ్రా చేసి ఆర్డరు విలువలో 10 శాతంకు బ్యాంకు గ్యారంటీకి గ్యారంటీ సీరియదుకు పైన 6 నెలలకు కాలమునకు (12 నెలలు) ముందుగా దాఖలు చేయవలెను.

ధరావతు:—సరఫరా చేసే సామగ్రి విలువకు 1 శాతం మొత్తమును ధరావతు స్టేట్ బ్యాంక్‌లన్ ఇండియా, నర్సీపట్నం బ్రాంచ్‌పై, ప్రాజెక్టు అకవుంట్సు ఆఫీసర్, లోయర్‌సీలేరు హైడ్రోఎలెక్ట్రిక్ స్కీము, మోతుగూడెంవారిపేర్న డిమాండు డ్రాఫ్టును పంపవలెను.

సెక్యూరిటీ డిపాజిటు :—విజయము పొందిన టెండరరు ఆర్డరు విలువలో 2 శాతం మొత్తమును టెండరు అంగీకరించినట్లు యింటిమేషన్ అందిన పదిరోజులలోగా చెల్లించవలెను.

ప్రత్యేక స్పెసిఫికేషన్ యివ్వబడదు. ధరావతు చెల్లించినట్లు మరియు, ధర చెల్లింపు విషయము ఆం.ప్ర. రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు షరతులను అంగీకరించినట్లు టెండరు కవర్లపై తప్పక వ్రాయవలెను. ఆ విధంగా వ్రాయని టెండర్లను, కవర్లు విప్పకనే త్రిప్పివంపుదురు.

వారిడిటీ:—టెండరు అంగీకరించు గడువు కాలము 60 రోజులు ఉండగలదు. తంతి ద్వారా ఆర్డరు అంగీకరించబడును.

ఏ కారణము వివరించకుండా ఏ టెండరునైనను లేక అన్నింటిని నిరాకరించు హక్కు ఈ క్రింది సంతకపుదారునికి కలదు.

(సం.) సూపరింటెండింగ్ ఇంజినీర్,
డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్,
ఎల్. ఎస్. ప్రాజెక్టు, మోతుగూడెం.

బంగ్లా సంక్షోభం తొలగేవరకు సైన్యాల ఉపసంహరణ జరుగదు

లోక్‌సభలో ప్రధాని విస్పష్ట ప్రకటన: బంగ్లా సమస్యకు రాజకీయ పరిష్కారావశ్యకతను ప్రపంచ దేశాలు గుర్తించినట్లు శ్రీమతి గాంధి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబర్ 16 :

భారత్ భద్రతకు ముప్పుగా పరిణమించిన బంగ్లాదేశ్‌లోని కల్లోల పరిస్థితి సంతృప్తికరంగా పరిష్కరింపబడేవరకు మన సరిహద్దుల నుండి సైనికదళాలను ఉపసంహరించటం జరుగదని లోక్‌సభలో నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టంగా ప్రకటించారు.

విదేశాలలో తాము జరిపిన పర్యటన గురించి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న లోక్‌సభలో ప్రకటన చేశారు. ప్రధాని తమ ప్రకటన చేయటానికి సభలో నిలబడగానేసభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

భారత్ స్వాతంత్ర్యాన్ని భద్రతను రక్షించుకొనటానికై దేశంలోని ప్రతి పురుషుడు స్త్రీ సన్నద్ధులుగా ఉన్నట్లు తమ ప్రసంగంలో ప్రధాని అన్నారు.

భారత్‌పై బడిన భారం తగ్గించుకొనటానికి, భారత్ భద్రతకు ఏదో సాకుతో ముప్పు తెచ్చేందుకు ప్రయత్నించే వారి యత్నాలను నమ్మి చేయటానికి అవకాశమైన ఏ సకల చర్యలను గైకొనటానికి సిద్ధంగానేతాము విదేశాలలో పర్యటన జరిపినట్లు తమ ప్రసంగంలో శ్రీమతి గాంధి అన్నారు.

షేక్ ముజిబుర్ రెహమాన్‌ను విడుదల చేయటం అత్యవసరమని పలు దేశాలు గ్రహించి, యీ విషయాన్ని పాకిస్తాన్ సైనిక పాలకులకు నచ్చ చెప్పాలని భావిస్తున్నాయి అని కూడా తమ ప్రసంగంలో ప్రధాని అన్నారు.

ప్రజలు ఎప్పుడో పలికే ఆత్మవిశ్వాసంతో మెలగాలని, అలా అయితేనే భారత్‌పై ఎట్టి దెబ్బ తీయటం అసంభవమని జయటే వారు తెలుసుకుంటారని కూడా తమ ప్రసంగం ముగిస్తూ శ్రీమతి గాంధి దేశ ప్రజలకువిజ్ఞప్తి చేశారు.

కత్తుల జళిపింపుల వలనూ, భారత్‌పై బలవంతంగా యుద్ధాన్ని రుద్దటంవలనూ ఎట్టి మేలు జరుగబోదని యిప్పటికైనా పాకిస్తాన్ సైనిక పాలకులు గ్రహించగలరనే తాము ఆశిస్తున్నట్లు శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

బంగ్లాదేశ్‌లో యిదివరకే ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులతో చర్చలు జరిపి వారి వాంఛలకు అనుగుణంగా ఒక రాజకీయ పరిష్కారాన్ని కనుగొనకుండా బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించబూనటం విచ్ఛిత్తియోజనం అని తాము సందర్శించిన ఆరు దేశాల నాయకులు, తటస్థులు గ్రహించినట్లు కూడా శ్రీమతి గాంధి అన్నారు.

బంగ్లాదేశ్ సమస్య పాకిస్తాన్ అంతరంగిక సమస్య అనే ఒక తేలిక సిద్ధాంతాన్ని అంగీకరించుకుని చాలా కాలం అతివిచారకరమైన ఉదాసీన పద్ధతిని అవలంబించిన పిమ్మట ఇప్పుడిప్పుడే యీ సమస్యకు పరిష్కారం కనుగొనాలన్న ఆతృతవివిధదేశాలలోకానవస్తున్నది.

ఈ సమస్యను తప్పుదారి పట్టించి,దీనిలో సమితి జోక్యాన్ని కల్పించి, బంగ్లాదేశ్ ప్రజల పోరాటాన్ని భారత్ పాక్ దేశాల మధ్యయుద్ధంగా చిత్రించాలని పాకిస్తాన్ వేసిన ఎత్తులు ఇప్పుడు ప్రపంచానికి బాగా తెలిసి వస్తున్నాయి అని ప్రధాని తమ ప్రసంగంలో అన్నారు.

తాము వాషింగ్‌టన్‌లో ఉండగా పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరా నిలిచి పోయినట్లు తెలిసిందని ప్రధాని అన్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీల నుండి కూడా పాకిస్తాన్‌కు ఎటువంటి ఆయుధాల సరఫరా కావటం లేదని తమకు తెలియ వచ్చినట్లు తమ ప్రసంగంలో శ్రీమతి గాంధి అన్నారు.

బంగ్లా శరణార్థులకు నవోదయం పెంపు చేయబడగల సూచనలు తమకు అందినవని, శరణార్థుల విషయంలో భారత్ పడుతున్న బరువు బాధ్యతలనట్లు ప్రపంచ దేశాల పాలు భూతి బాగా ఉన్నదని కూడా ప్రధాని అన్నారు.

శరణార్థుల వలస యిలాగే పెరిగి పోకుండా నిరోధించటానికి అనువైన పరిస్థితులనుబంగ్లాదేశ్‌లో నెలకొల్పాలని, భారత్‌కు పారిపోయి వచ్చిన శరణార్థులు తిరిగి వచ్చేందుకు అవసరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని కూడా అన్ని దేశాల నాయకులు అంగీకరించినట్లు శ్రీమతి గాంధి వివరించారు.

విదేశాలలో తాము జరిపిన పర్యటన గురించి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న లోక్‌సభలో ప్రకటన చేశారు. ప్రధాని తమ ప్రకటన చేయటానికి సభలో నిలబడగానేసభ్యులుపెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

భారత్ స్వాతంత్ర్యాన్ని భద్రతను రక్షించుకొనటానికై దేశంలోని ప్రతి పురుషుడు,స్త్రీ సన్నద్ధులుగా ఉన్నట్లు తమ ప్రసంగంలో శ్రీమతి గాంధి అన్నారు.

భారత్‌పై బడిన భారం తగ్గించుకొనటానికి, భారత్ భద్రతకు ఏదో సాకుతో ముప్పు తెచ్చేందుకు ప్రయత్నించే వారి యత్నాలను నమ్మి చేయటానికి అవకాశమైన ఏ సకల చర్యలను గైకొనటానికి సిద్ధంగానేతాము విదేశాలలో పర్యటన జరిపినట్లు తమ ప్రసంగంలో శ్రీమతి గాంధి అన్నారు.

షేక్ ముజిబుర్ రెహమాన్‌ను విడుదల చేయటం అత్యవసరమని పలు దేశాలు గ్రహించి, యీ విషయాన్ని పాకిస్తాన్ సైనిక పాలకులకు నచ్చ చెప్పాలని భావిస్తున్నాయి అని కూడా తమ ప్రసంగంలో ప్రధాని అన్నారు.

ప్రజలు ఎప్పుడో పలికే ఆత్మవిశ్వాసంతో మెలగాలని, అలా అయితేనే భారత్‌పై ఎట్టి దెబ్బ తీయటం అసంభవమని జయటే వారు తెలుసుకుంటారని కూడా తమ ప్రసంగం ముగిస్తూ శ్రీమతి గాంధి దేశ ప్రజలకువిజ్ఞప్తి చేశారు.

కత్తుల జళిపింపుల వలనూ, భారత్‌పై బలవంతంగా యుద్ధాన్ని రుద్దటంవలనూ ఎట్టి మేలు జరుగబోదని యిప్పటికైనా పాకిస్తాన్ సైనిక పాలకులు గ్రహించగలరనే తాము ఆశిస్తున్నట్లు శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

బంగ్లాదేశ్‌లో యిదివరకే ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులతో చర్చలు జరిపి వారి వాంఛలకు అనుగుణంగా ఒక రాజకీయ పరిష్కారాన్ని కనుగొనకుండా బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించబూనటం విచ్ఛిత్తియోజనం అని తాము సందర్శించిన ఆరు దేశాల నాయకులు, తటస్థులు గ్రహించినట్లు కూడా శ్రీమతి గాంధి అన్నారు.

బంగ్లాదేశ్ సమస్య పాకిస్తాన్ అంతరంగిక సమస్య అనే ఒక తేలిక సిద్ధాంతాన్ని అంగీకరించుకుని చాలా కాలం అతివిచారకరమైన ఉదాసీన పద్ధతిని అవలంబించిన పిమ్మట ఇప్పుడిప్పుడే యీ సమస్యకు పరిష్కారం కనుగొనాలన్న ఆతృతవివిధదేశాలలోకానవస్తున్నది.

ఈ సమస్యను తప్పుదారి పట్టించి,దీనిలో సమితి జోక్యాన్ని కల్పించి, బంగ్లాదేశ్ ప్రజల పోరాటాన్ని భారత్ పాక్ దేశాల మధ్యయుద్ధంగా చిత్రించాలని పాకిస్తాన్ వేసిన ఎత్తులు ఇప్పుడు ప్రపంచానికి బాగా తెలిసి వస్తున్నాయి అని ప్రధాని తమ ప్రసంగంలో అన్నారు.

తాము వాషింగ్‌టన్‌లో ఉండగా పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరా నిలిచి పోయినట్లు తెలిసిందని ప్రధాని అన్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీల నుండి కూడా పాకిస్తాన్‌కు ఎటువంటి ఆయుధాల సరఫరా కావటం లేదని తమకు తెలియ వచ్చినట్లు తమ ప్రసంగంలో శ్రీమతి గాంధి అన్నారు.

బంగ్లా శరణార్థులకు నవోదయం పెంపు చేయబడగల సూచనలు తమకు అందినవని, శరణార్థుల విషయంలో భారత్ పడుతున్న బరువు బాధ్యతలనట్లు ప్రపంచ దేశాల పాలు భూతి బాగా ఉన్నదని కూడా ప్రధాని అన్నారు.

శరణార్థుల వలస యిలాగే పెరిగి పోకుండా నిరోధించటానికి అనువైన పరిస్థితులనుబంగ్లాదేశ్‌లో నెలకొల్పాలని, భారత్‌కు పారిపోయి వచ్చిన శరణార్థులు తిరిగి వచ్చేందుకు అవసరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని కూడా అన్ని దేశాల నాయకులు అంగీకరించినట్లు శ్రీమతి గాంధి వివరించారు.

పి.సి.సి అడ్‌హాక్ కమిటీ అధ్యక్ష పదవి

ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 16 : ఆంధ్రపత్రిక ప్రచురించారని చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక సంఘం అధ్యక్షుడనని తాను సూచించిన వారికే వచ్చేట్టు వాతావరణం ఉన్నదంటే అంతకన్నా ఎవరు సంతోషించదగిన విషయం ఏమి ఉన్నదని, ఇంతకూ అది అఖిల భారత కాంగ్రెసు చేయవలసిన నిర్ణయమని తాము మొదటి నుంచి చెబుతున్నామని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న పత్రికా ప్రతినిధులతో సచివాలయంలో మాట్లాడుతూ చెప్పారు.

ముఖ్యమంత్రిపదవీ,ముఖ్యమంత్రితో సంప్రదించి వారికి హితులైన వారికే ప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక సంఘాధ్యక్ష పదవి ఇచ్చే దోరణితో అధిష్టాన వర్గం ఉన్నదనే వార్తను గూర్చి ముఖ్యమంత్రిని ఒక విలేకరి అడగగా, ఆయన పై విధంగా సమాధానం ఇచ్చారు. తాము ఢిల్లీ వెళ్లినప్పుడు కాంగ్రెసు అధ్యక్షులను, ప్రధాన మంత్రిని కలుసుకుంటామని, తాము వారితో సంప్రదింపులు జరిపాక తాత్కాలిక సంఘం ఏర్పాటు అఖిల భారత కాంగ్రెసు సంఘం సాధ్యమైనంత త్వరలో చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇవాళ సాయంత్రం విమానంలో ఢిల్లీవెళ్లారు. వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, క్రయ విక్రయ నిడ్డంగుల ఛైర్మన్ శ్రీ మూర్తిరాజు కూడా ఇవాళ ఢిల్లీవెళ్లారు. ఈ మంత్రులు ఇద్దరు ముఖ్యమంత్రిని ఇవాళ కలుసుకుని మాట్లాడారు.

కొత్త పన్నుల ప్రతిపాదనలు

పార్లమెంట్‌కులాంఛనంగాసమర్పణ

న్యూఢిల్లీ, నవంబరు 16 : బంగ్లాదేశ్ శరణార్థులపై ఖర్చును భరించడం కోసం అదనపు పన్నుల సవరణలు కనుగొనటానికి ఆర్డినెన్సుల ద్వారా నిన్నటినుంచి అమలులోకి తీసుకొనివచ్చిన కొత్త పన్నుల ప్రతిపాదనలను నిన్న మధ్యాహ్నం పార్లమెంటుకు లాంఛన ప్రాయంగా నివేదించారు.

లోక్‌సభలో ఈ ఆర్డినెన్సులను ప్రవేశపెట్టినప్పుడు సభ్యులు నిరసనలు ప్రకటించారు. అయితే పార్లమెంటరీ చట్టాల ద్వారా ఆర్డినెన్సులు ధ్రువీకరణను పొందే వరకు వివరణ పద్దని సభాపతి ఇచ్చిన సలహాను వారు పాటించారు. రాజ్యసభలో మాత్రం ఈ ఆర్డినెన్సుల నివేదికను రెండు గంటల పాటు నిలిపి వేయడంలో ప్రతిపక్ష సభ్యులు కృత కృత్యులయినారు.

రాజ్యసభలో ఆర్డినెన్సుల ప్రతిపాదనకు అంతరాయం

న్యూఢిల్లీ, నవంబరు 16 : కొత్త పన్నుల కోసం మూడుఆర్డినెన్సులు జారీ చేసినందుకు ప్రతిపక్ష వర్గాలన్నీ నిన్న రాజ్యసభలో కలసికట్టుగా ప్రభుత్వాన్ని విమర్శించాయి. ప్రభుత్వం చర్య ఈ దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆ పార్టీలు పేర్కొన్నాయి.

పార్లమెంటు కడపిన సమావేశానికి, ఈ సమావేశానికి మధ్య గల కాలంలో రాష్ట్రపతి జారీ చేసిన 13 ఆర్డినెన్సులను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ వసంతసాథే సభ నాకి ముందుంచినప్పుడు ప్రతిపక్ష సభ్యులు అదే సభగా అభ్యంతరాలు తెలిపారు.

రాజ్యసభలో 45 నిమిషాల వేడి చర్చ జరిగిన అనంతరం సభ్యులు ప్రస్తావించిన అంశాలను తాను ఆలోచించేంత వరకు ఆర్డినెన్సును సభవారికి సమర్పించవద్దని ఉపాధ్యక్షుడు శ్రీ వి. బాబాజీ తీర్పు ఇచ్చారు.

ఈ సభలో ఇలా జరగడం ఇదే మొదటి సారి.

శ్రీ మూర్తిరాజుపై ఆరోపణల పరిశీలన

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, నవంబరు 16 : మంత్రి శ్రీ మూర్తిరాజుపై కొందరు కాంగ్రెసు ప్రముఖులు చేసిన ఆరోపణల సంగతిని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శాసన సభ్యుడు శ్రీ కె. విజయ నరసింహరాజు, శాసన మండలి సభ్యుడు శ్రీ చిట్టూరి సుబ్బారావు కొందరి శ్రీ మూర్తిరాజు చేసే ధర్మ కార్యాలు నామమాత్రమే గాని, క్రియలో తూర్పుమేడపి ఘాదానం క్రింద ఇచ్చినటువంటి విరాళాలు కూడా వినియోగం కాలేదని, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యకు, ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుకు తెలియ జేశారు. భారత్ ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము కూడా ఈ వ్యవహారాన్ని విచారించాలని వారు పేర్కొన్నారు.

తమపై జరిగిన ఆరోపణలు నిరాధారము, నష్టదూరము అనీ, ప్రజలే నిజాన్ని గ్రహించగలరని, నిజమైన కాంగ్రెసువాదీ అయినవారు ఎవరూ బహిరంగంగా పత్రికలకు ఒక కాంగ్రెసు వాదిపై ఆరోపణలు చేస్తూ పిడిని పడరని మంత్రి శ్రీ మూర్తిరాజు ఖండించారు.

తూర్పు సరిహద్దుల్లో 359 మంది మృతి

పాకిస్తాన్ సైనికుల కాల్పులపై రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 16: మార్చి 25 నుండి నవంబర్ 1 వరకు తూర్పు సరిహద్దు రాష్ట్రాలలో ప్రాంతాలపై పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల వలన 359 మంది ప్రజలు చనిపోయినట్లు, 865 మంది గాయపడినట్లు రాజ్యసభలో నేడు రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తెలిపారు.

ఈ కాలంలో సైనిక దళాలు ఇద్దరు, గ్రామస్థులు మొత్తం 4గురు మంది అమరులయ్యారనీ, 78 మంది ఇతరులు గాయపడ్డారనీ, రక్షణ దళ సభ్యులు కొంత మంది తో సహా మొత్తం 34మంది కనబడటం లేదు అని ఆయన అన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం

నవంబర్ 22న కొత్త కాంగ్రెస్ ఎన్నికలసంఘం సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 16 : రానున్న అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే ఎత్తుగడ నిర్ధారించడానికి కొత్త కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం నవంబర్ 22న లేదా ఇక్కడ సమావేశ మవుతుంది.

నిన్న రాత్రి ఇక్కడ సమావేశమయిన కేంద్ర పార్లమెంటరీబోర్డు, అసెంబ్లీ సభ్యులకు సంబంధించిన పార్టీ అభ్యర్థుల ఎంపిక డిసెంబర్ 25వ తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించింది. దీనివల్ల పార్టీ అభ్యర్థులకు పార్టీకి ప్రచారం కోసం తగు వ్యవధి లభించడానికి వీలవుతుందని బోర్డు అభిప్రాయపడింది.

కాంగ్రెస్ కార్యవర్గం నవంబర్ 26 ప్రాంతంలో సమావేశమై అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాలనూ సంస్థా వ్యవహారాలను పరిశీలిస్తుంది.

"కాంగ్రెస్ భవనం దాడిపై ఉన్నతాధికార దర్యాప్తు జరగాలి"

రాజ్యసభలో గురుపాదస్వామి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16 : 200 మంది కాంగ్రెసువాదులు గత శనివారం నాడు జంతర్ మంతర్ రోడ్‌లోని ఎ. ఐ. సి. సి. కార్యాలయంపై దాడిచేసి, సంస్థా కాంగ్రెసు అధినేతలో ఉన్న ఆ కార్యాలయం అవరణను ఆక్రమించుకున్న సంఘటనపై ఉన్నతాధికార దర్యాప్తు జరగాలని రాజ్యసభలోని ప్రతిపక్ష వాయకుడు శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి నిన్న గట్టిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ గురుపాదస్వామి రాజ్యసభలో మాట్లాడుతూ ఆ కార్యాలయం అవరణను తమ పార్టీకి తిరిగి అప్పగించి శీలాలని చెప్పారు.

పోలీసులు కొత్త కాంగ్రెసు పార్టీ వారితో లాలూచీపడి తమపార్టీ వారిని లోపలికి వెళ్లకుండా అడ్డుకొన్నారని, తమ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులపై తమ కళ్ల ముందే అఘాయిత్యం జరుగుతున్నా, బాధితులు ఫిర్యాదు చేసిన కూడా పోలీసులు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు.

నంబర్ 7 జంతర్ మంతర్ రోడ్‌లో తాము నిన్నటి నుంచి శాంతియుత సత్యాగ్రహాన్ని ప్రారంభించామని, బైటాయింపు చేశామని ఆయన అన్నారు.

కొత్త కాంగ్రెసుకు చెందిన శ్రీ కృష్ణకాంత్ అభ్యంతరాన్ని లేవదీస్తూ నవంబర్ 11వ తేదీన ఎన్నికల చిహ్నం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దరిమిలా సంస్థా కాంగ్రెసు సంస్థగా నుమగడము కోల్పోయినదని అన్నారు.

తీర్పు చిహ్నానికి మాత్రమే సంబంధించినదనీ, ఆస్తికి సంబంధించినది కాదని శ్రీ గురుపాదస్వామి అన్నారు.

కొత్త కాంగ్రెసువారు అక్రమంగా దొరబడి బలవంతంగా ఎ. ఐ. సి. సి. కార్యాలయాన్ని ఆక్రమించుకోవడానికి బదులు సివిల్ కోర్టులో దావా వేసి ఉంటే బాగుండేదని ఆయన చెప్పారు.

రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ బాబాజగజీవన్‌రామ్ చేసిన సలహాను ప్రతిపక్ష వాయకుడు ఒక అంశాన్ని మాత్రమే పరిశీలించారని, ప్రజల్లో త్వం ఈ అంశాన్ని గమనించ గలదని ఆశిస్తున్నామని అన్నారు.

అత్యంత ముఖ్యమయిన అంశాన్ని తాను ప్రస్తావించవలసి ఉన్నదని శ్రీ గురుపాదస్వామి పట్టుబట్టడంతో తన విదేశీ పర్యటన గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటన చేయడం అరగంట ఆలస్యమయింది. ప్రధాని ప్రకటన చేయడానికి ముందు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడడానికి అనుమతించే విషయమై శ్రీయుతులు ఎ. పి. చటర్జీ (మార్క్సిస్టు) నిరంజన్ వర్మ (జనసంఘం) రాజనారాయణ్ (యు. పి) శ్రీయుతులు చంద్రశేఖర్, అర్జున్ ఆరోరా, కృష్ణకాంత్ (కొత్త కాంగ్రెసు)లకు మధ్య వాదోపవాదాలు జరిగాయి.

ఆంధ్రకు 40వేల టన్నుల మంతక బియ్యం

లోక్‌సభలో షిండే వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 16 : కేంద్ర సరిశీలక బృందం ఈ నెలలో పరిస్థితి పర్యాలోచనం చేయడానికి వీలుగా రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితుల గురించి తాజా సమాచారాన్ని అందచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

నిన్న లోక్‌సభలో శ్రీ పి. వెంకట సుబ్బయ్య అడిగిన ప్రశ్నకు వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే పై విధంగా జవాబిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం కోర్కెపై కేంద్రం నిల్వల నుంచి రాష్ట్రానికి 40 వేల టన్నుల మంతక బియ్యాన్ని కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. కేంద్ర బృందం సిఫార్సు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష నివారణకుగాను 18న్నర కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ సమస్య

ముఖ్యమంత్రి మౌనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 16 : మీ మంత్రుల గోత్రం వృద్ధి కాగల అవకాశమేమైన ఉన్నదా ? అని నేడు సచివాలయంలో పత్రికా విలేకరులు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును ప్రశ్నించగా ఆయన అవునని గాని, కాదని గాని సమాధానం చెప్పకుండా దాటివేసి మీరే అంటూ దాటవేశారు.

నగర పీఠికన సమాజం తరపున నేడు ముఖ్యమంత్రికి ఒక వినతి పత్రం సమర్పించబడింది. లింగాయత్‌లకు మంత్రి వర్గంలో స్థానమివ్వాలని ఆ సంఘంవారు ఆ వినతి పత్రంలో కోరారు. సంఘంవారు వినతిపత్రంలో యిలా విన్నవించారు: రాష్ట్రంలో పది లక్షల మంది లింగాయతులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం లింగాయత్‌లాకు యిద్దరు మంత్రులు ఉండేవారు. కొత్తవారు కత్తం వచ్చాక మూడవ జాబితాలో కూడా మాకు ప్రాతినిధ్యం లభించలేదు.

స్వరన్ సింగ్‌కు చైనా విదేశాంగమంత్రి కృతజ్ఞతా సందేశం

న్యూఢిల్లీ, నవంబరు 16 : తమ దేశానికి బహుజాతిసమితిలో న్యాయంగా లభించవలసిన స్థానం లభించినందుకు అభినందనలు తెలుపుతూ భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్ సింగ్ పంపిన సందేశానికి కృతజ్ఞత తెలుపుతూ చైనా తాత్కాలిక విదేశాంగ మంత్రి చీపెంఫే నిన్న శ్రీ సింగ్‌కు ఒక సందేశం పంపారు.

చాంగ్‌కై షేక్ ముఠావారు బహిష్కరించి, చైనా ప్రతినిధులకు ప్రపంచ సంస్థలోని అన్ని విభాగాలకు ప్రాతినిధ్యం కల్పించటం పట్ల ఆయన కృతజ్ఞత తెలిపారు.

బంగ్లాదేశ్ సమస్యపై తొందరపడి నిర్ణయం తగదు

ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16 : బంగ్లాదేశ్ సమస్యపై ప్రభుత్వంగాని, అధికారపక్షం గాని తొందరపడి లేదా కోపావేశాలతో ఒక నిర్ణయాన్ని తీసుకోరాదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ చెప్పారు.

పాశ్చాత్య దేశాల నాయకులతో తాను జరిపిన చర్చల గురించి శ్రీమతి గాంధి నిన్న రాత్రి ఇక్కడ కాంగ్రెసు పార్లమెంటరీపార్టీకి వివరించారు.

శరణార్థుల సహాయార్థం తపాల ఖర్చు మీద పన్ను

1971 నవంబరు 15 నుంచి

ఈ క్రింద పేర్కొన్న ప్రతిదానికీ మీరు అయిదు పైసలు పన్ను చెల్లించవలసి ఉంటుంది.

* ఉత్తరాలు (ప్రభుత్వ సేవార్థం పంపునవి కూడ) * ఇన్‌లాండ్ లెటర్లు
* పార్శెల్లు * మనియార్డరులు * టెలిగ్రాఫిక్ మనియార్డరులు
* టెలిగ్రాములు * ఫోటోగ్రాములు * పోస్ట్ డే కవర్లు
* మినహాయింపు ఇస్తున్నట్టు నిర్దిష్టంగా పేర్కొనిన ఇతర పోస్టల్ ఖర్చులు

పోస్టులో విదేశాలకు పంపే వస్తువులు, బంగీలు, ఉత్తరాలు మొదలైన వాటి మీద ఈ పన్ను చెల్లించవలసి వుంటుంది. తగినన్ని తపాల బిళ్ళలు అంటించ

ఒంగోలు జిల్లా క్షామపీడిత ప్రాంతాలకు '74 నాటికి నాగార్జున సాగర్ నీళ్లు

గుండ్లకమ్మ అక్విడెక్టుకు శంకుస్థాపనచేస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) దూపాడు, నవంబరు 16 :

నిరంతరం కాటమీడిత ప్రాంతాలైన దర్శి, కనిగిరి, పొదిలి, మార్కాపురం తాలూకాలకు నాగార్జునసాగర్ జలాలు 1974 నాటికి సరఫరా చేయడానికి వీలుకలిగే గుండ్లకమ్మ అక్విడెక్టుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ శీలం సిద్దారెడ్డి నిన్న సాయంత్రం మార్కాపురం తాలూకా దూపాడువద్ద శంకుస్థాపన చేశారు.

ఈ అక్విడెక్టు నిర్మాణానికి ఒక కోటి రూపాయల వ్యయం అవుతుంది.

అహోర్ మెయిన్ కాలువ దూపాడువద్ద గుండ్లకమ్మనుదాటి దర్శి తాలూకాలోని లక్ష్మీపురంలో ప్రవేశిస్తుంది. ఈ సందర్భంలో జరిగిన సభకు మాజీ మంత్రి శ్రీ లాంబాడానాయపరెడ్డి అధ్యక్షత వహించారు.

అక్విడెక్టుకు శంకుస్థాపన చేసిన అనంతరం శ్రీ సిద్దారెడ్డి ప్రసంగిస్తూ కామపీడిత ప్రాంతాలకు సాధ్యమైనంత త్వరగా నీరు సరఫరా చేయాలని రాష్ట్రప్రభుత్వం ఆతృత చెందుతోందని నిధుల కొరతవల్ల అహోర్ మెయిన్ కాలువ ఒంగోలు జిల్లాలోని ఈ ప్రాంతాలకు తీసుకురావడంలో జాప్యం జరిగిందని అయిన అన్నారు.

నాగార్జునసాగర్ జలాలు ఒక్క గుంటూరు జిల్లాలోనే వాడుకోవచ్చునని అప్పుడు ఇంత వ్యయం కూడా అవసరం లేదని అయితే సాంఘిక న్యాయంచేకూర్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఒత్తిడులకు లొంగకుండా సాగర్ జలాలను సాధ్యమైనంత త్వరలో ఒంగోలు జిల్లాలోని క్షామ పీడిత ప్రాంతాలకు అందివ్వాలని ప్రభుత్వం భావిస్తోందని శ్రీ సిద్దారెడ్డి స్పష్టం చేశారు.

ఇప్పుడు అక్విడెక్టుకు 110వ మైలు వద్ద శంకుస్థాపన చేశారు. 110వ మైలు వరకు కాలువ తీసుకురావడానికి అనేక ఒడుదుడుకులను ఎదుర్కోనవలసి వుందని వాటిని అధిగమించి పర్వత ప్రాంతాలలో డీప్‌కట్స్ అక్విడెక్టులు నిర్మిస్తుందని మంత్రి వివరించారు.

ఈ అక్విడెక్టు మీదుగా 3 లక్షల శతకోటి ఘనపుటడుగులు నీరు ప్రవహించి 3 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేయగలదని అయితే లోకలైజేషన్‌లో మార్పులు చేసి ఆరుతడి మాగాణి క్రింద 4 లక్షల ఎకరాలను సాగులాయకం చేయవచ్చని ఆయన అన్నారు.

పదిలాల వినియోగంపై మైసూరు మహారాష్ట్రలతో వచ్చిన వివాదం పై ట్రిబ్యునల్ వారు మనకు లాభదాయకంగా ఉండేవిధంగా తీర్పు యివ్వగలరని అందుకు వారు మనయొక్క వాదాలను పూర్తిగా అవగతం చేసుకున్నారని శ్రీ సిద్దారెడ్డి వివరించారు.

అంతకుముందు కాలువల చీఫ్ ఇంజినీరు శ్రీ టి. పి. కృష్ణారావు స్వాగతం చెబుతూ ఈ అక్విడెక్టు కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామని రెండున్నర సంవత్సరాల లోపే నిర్మాణం పూర్తి కాగలదని తమకు నమ్మకం ఉన్నదని అన్నారు. అక్విడెక్టు పూర్తి కావడంతో నాగార్జునసాగర్ కుడి కాలువ 11 నుండి 15 బ్రాంచులు పూర్తి అయి అనుకున్న 12 లక్షల ఎకరాలకు నీటివసతి ఏర్పడు తుందని అన్నారు.

కుడికాలువకు ఈ ఏడాది రాష్ట్ర ప్రభు

(మిగతా 4 వ పేజీలో)

రాష్ట్రాల వోవర్ డ్రాఫ్టులు

రు. 254 కోట్ల మేరకువున్నట్లు

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16: 1971 నవంబర్ 5 నాటికి ఎనిమిది రాష్ట్రాలు మొత్తం 254 కోట్ల రూపాయల మేరకు వోవర్ డ్రాఫ్టులు తీసుకొని వున్నవని 1971—72 రాష్ట్రాల బడ్జెట్‌లో భర్తీ చేయకుండా వున్న లోటు 204 కోట్ల రూపాయల మేరకు కలదని కేంద్ర సహాయ మంత్రి శ్రీ కె. ఎల్. గణేశ్ నేడు రాజ్యసభలో శ్రీయు. కె. లక్ష్మణ గౌడ్ ప్రశ్నకు ఇచ్చిన వ్రాతమూలక సమాధానంలో తెలియజేశారు.

వోవర్ డ్రాఫ్టులు తగ్గించేందుకు మార్గాలు కనుగొనే దృష్టితో వోవర్ డ్రాఫ్టులు వున్న రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులతో సమావేశాలు జరిగినవని శ్రీ గణేశ్ అన్నారు. వోవర్ డ్రాఫ్టుకల రాష్ట్రాలు ఇవి: ఆంధ్రప్రదేశ్, 44.59 కోట్ల రూపాయలు, రాజస్థాన్ రు. 44.83 కోట్లు, తమిళనాడు రు. 58.66 కోట్లు, మైసూరు రు. 40.62 కోట్లు, మహారాష్ట్ర రు. 29.63 కోట్లు, కేరళ రు. 24.73 కోట్లు, బీహార్ రు. 8.08 కోట్లు, అస్సాం రు. 2.90 కోట్లు.

వోవర్ డ్రాఫ్టుల విషయమై కేంద్రం ఆందోళనతో రాష్ట్రాలు ఏకీభవించినవని, వోవర్ డ్రాఫ్టులను తగ్గించేందుకు వ్యయంలో పొదుపు, ఆదనపు వనరుల సమీకరణ సహా అన్ని చర్యలు తీసుకొనడానికి అంగీకరించినవని శ్రీ గణేశ్ చెప్పారు.

—:o:—

మంత్రుల కార్యదర్శి

హైదరాబాదు, నవంబరు 16 : శ్రీ జి. వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌బోర్డు ఆఫీసర్ ఆఫ్ స్పెషల్ డ్యూటీ కార్యదర్శి రవాణా శాఖామంత్రికి ప్రయివేటుకార్యదర్శిగా నియమితులయ్యారు.

శ్రీ బి. నరసింహారెడ్డి, జిల్లా ప్రజా సంబంధాల శాఖాధికారి ఉపముఖ్యమంత్రికి ప్రయివేటు కార్యదర్శిగా నియమించబడ్డారు.

శ్రీ టి. డి. పాన్నస్వామి, ప్రభుత్వం ఆఫీస్టెంటు సెక్రటరీ, ఉపముఖ్యమంత్రికి ప్రయివేటు సెక్రటరీగా నియమితులయ్యారు.

రాష్ట్ర శాసనసభ విలేఖరులకు ప్రత్యేక వేతనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 16 : రాష్ట్ర శాసనసభ విలేఖరులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వేతనం మంజూరు చేసింది.

ఆంధ్రప్రదేశ్ శాసన సభా విలేఖరుల సంఘంలో అధికవేతనంస్కేలు (రు 350—750) కోరిన దృష్ట్యా రెజిస్టర్ లోని విలేఖరులకు నెలకు 35 రూపాయల ప్రత్యేక వేతనం తరగతి వేతనాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇది సెప్టెంబరు 22 నుంచి అమలులోకి వస్తుందని, నేడు అధికార ప్రకటన వెలువడింది.

సి. వి. రామన్ వర్ధంతి : తపాల బిళ్ళ విడుదల

న్యూఢిల్లీ, నవంబరు 16 : ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి. వి. రామన్ తొలివర్ధంతి సందర్భంలో నవంబరు 21 తంతి—తపాలా శాఖవారు ప్రత్యేక తపాలాబిళ్లను విడుదల చేస్తున్నారు. ఒక వజ్రం మీద డాక్టర్ సి. వి. రామన్ చిత్రం ముద్రించబడి ఉండే ఈ తపాలాబిళ్ల ఖరీదు ఇరవై పైసలు.

ప్రధానిపై మొరార్జీ దేశాయ్ తీవ్రారోపణ

కాంగ్రెస్ భవనంవద్ద దౌర్జన్యాలు శ్రీమతి గాంధికి ముందుగా తెలిసే జరిగాయని విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 16 : ఇక్కడి బంతర్ మంతర్ రోడ్డులోగల అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ భవనంవద్ద నవంబర్ 13, 14 తేదీలలో జరిగిన సంఘటనల సందర్భంగా కొత్త కాంగ్రెస్ చట్టవ్యతిరేకంగా వ్యవహరించిందని, పోలీసులు తమ కర్తవ్యాన్ని నిర్వహించలేదని, పార్లమెంటులో సంస్థా కాంగ్రెస్ పక్షం నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఆరోపించారు.

సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీపైన, కొందరు పార్లమెంటు సభ్యులపైన ఆ రెండు రోజుల్లో జరిగిన దౌర్జన్యాన్ని ఢిల్లీ పోలీసులు నిరోధించలేక పోవడాన్ని నిలదీసినందుకే లోక్‌సభలో ప్రతిపాదితమైన తీర్మానంపై చర్చను ఆయన ప్రారంభించారు.

ప్రధానికి తెలిసే ఈ సంఘటనలు జరిగాయని చెప్పడం అతిశయోక్తి కాదని తాను అనుకుంటున్నామని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

శ్రీమతి గాంధి విదేశ పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాతనే ఈ సంఘటనలు జరిగాయని, ఢిల్లీలో అందున్న న్యూఢిల్లీలో ఈ సంఘటనలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఆమె ప్రధానే గాక దేశీయాంగ మంత్రణి కూడానని ఆయన చెప్పారు.

ప్రధానికి తెలిసే ఈ సంఘటనలు జరిగాయన్న తమ వాదన తప్పని ఋజువయితే తప్పక క్షమాపణ చెప్పుకుంటామని శ్రీ దేశాయ్ అన్నారు.

ఈ సంఘటనల పట్ల శ్రీమతి గాంధి విచారపడుతున్నట్లు పత్రికలలో నేడు వచ్చిన వార్తలకు ఋజువేమీలేదని కూడా ఆయన వాదించారు.

ప్రధాని నిజంగానే విచారపడుతున్నట్లయితే జరిగిన తప్పు దిద్దడానికి ఆమెకు అడ్డం ఏమున్నదని శ్రీ దేశాయ్ ప్రశ్నించారు.

ఇద్దరు కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, కొంతకాలంపాటు ప్రధానికి కార్యదర్శిగా పని చేసి ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఆమె ప్రధాన ఏజెంట్‌గా పని చేసిన వ్యక్తి నియమకత్వాన ఆ రెండురోజుల్లో కొత్త కాంగ్రెస్ కార్యకర్తలు చట్టాన్ని ధిక్కరించి వ్యవహరించారని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

ఇలాంటి పనులవల్ల దౌర్బల్యమేది కొత్త కాంగ్రెసేనని అయితే అది తమకు సంబంధించిన విషయంకాదని, ఆయన అన్నారు.

ఇలాంటి చట్టధిక్కారం కొనసాగితే దేశ ప్రయోజనాలే దెబ్బతింటాయని, అదే తమకు పట్టిన విషయమని ఆయన పేర్కొన్నారు.

చట్టాలు అమలు జరిగేలా చూడటం పార్లమెంటు కర్తవ్యమని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఆ రెండు రోజుల్లోను పోలీసులు అక్కడ వున్నప్పటికి, శ్రీయుతులు సాదిక్ అలీ, ఎం. ఎస్. గురుపాదస్వామి, మహావీర్ త్యాగి, శ్రీమతి సుచేత కృపలానీ, శ్రీమతి సాదిక్ అలీలపై జరిగిన దౌర్జన్యాన్ని నిరోధించడానికి ఎలాంటి చర్య గైకొనలేదని, ఆయన ఆరోపించారు. కొత్త కాంగ్రెస్ నాయకులు భవనం లోనికి వెళ్లడానికి పోలీసులు అనుమతించారని, సంస్థా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లడానికి ఆవరోధం కలిగించారని ఆయన అన్నారు.

సంస్థా కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలను కొట్టడం గురించి శ్రీ దేశాయ్ ప్రస్తావించినప్పుడు కొందరు ప్రతిపక్ష సభ్యులు నిస్సిగ్గు నిస్సిగ్గు అని కేకలు వేశారు.

ఈ విషయం ప్రస్తుతం న్యాయస్థానం విచారణలో ఉన్నదని చెబుతూ, పాయింట్ ఆఫ్ ఆర్డర్లు ద్వారా చర్చను నిరోధించడానికి కొత్తకాంగ్రెసు సభ్యులు విఫల యత్నం చేశారు.

భవనం ఆక్రమణకు సంబంధించిన సంఘటనలపై కోర్టులో విచారణ జరుగుతున్నందున వాటిని గురించి చర్చించరాదని సభాపతి శ్రీ ధిల్లాన్ అన్నారు. అయితే ఆ రెండు రోజుల్లో పోలీసుల ప్రవర్తనపై కోర్టు విచారించడంలేదు గనుక వాటిని గురించి చర్చించవచ్చునని ఆయన చెప్పారు.

లోక్‌సభలో సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎమ్. మిశ్రా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు సహకార్యక్రమం పత్రంలో ఉన్నదని అందువల్ల శ్రీ మొరార్జీ దేశాయ్ చర్చను ప్రారంభించవలసిందని శ్రీ ఎస్. ఎం. జోషీ, సి. పి. ఐ. అన్నారు.

శ్రీ జెనర్జీ ప్రస్తావించిన విషయాన్ని భవిష్యత్తులో మార్గదర్శకంగా ఉండడం కోసం తర్వాత పరిశీలించడం జరుగుతుందని, సభాపతి చెప్పారు. ప్రస్తుత సందర్భంలో ఆ అభ్యంతరాన్ని లేనిదేనా చర్చను ప్రారంభించడానికి శ్రీ మొరార్జీదేశాయీకి ఆయన అనుమతినిచ్చారు.

హిందూ సమాజ పునరుద్ధరణమే విశ్వ హిందూ పరిషత్ లక్ష్యం

—పరిషత్ అధ్యక్షుని వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, నవంబరు 16: హిందూ మత సిద్ధాంతాలు, సూత్రాల గురించిన విజ్ఞానాన్ని కలగజేయటం ద్వారాను హిందూ సమాజాన్ని సంఘటితం చేయటం ద్వారాను అఖిలభారత విశ్వహిందూ పరిషత్ హిందూ సమాజాన్ని పునరుజ్జీవింప చేయగలదని యీ పరిషత్ అధ్యక్షులు ఉదయ్ పూర్ మహారాణా భగవత్‌సింహజీ నేడిక్కడ పేర్కొన్నారు. హిందూమత పరిరక్షణ పరిషత్తు ఆశయాలలో ఒకటని ఆయన తెలియజేశారు.

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, మతాంతరీకరణలో విశ్వహిందూ పరిషత్తుకు విశ్వాసం లేదనీ, ఎందుచేతనంటే, అన్ని యితర మతాలను గౌరవించాలని హిందూ మతం ఉద్బోధిస్తున్నదనీ, ఉదయ్ పూర్ మహారాణా పేర్కొన్నారు.

విశ్వహిందూ పరిషత్, ప్రపంచం అంతటా వ్యాప్తం అయి వున్న అంతర్జాతీయ హిందూ సమాజ శక్తులను సమైక్యం చేయాలని తీవ్రంగా కృషి చేస్తున్నదని అఖిల భారత విశ్వహిందూపరిషత్ అధ్యక్షులు పేర్కొన్నారు.

ఈ విధమైన సమైక్యం లేక, ఇంతవరకు హిందూ సమాజం అనేక శతాబ్దాలుగా కష్ట నష్టాలకు గురి అయింది అని అన్నారు. హిందూ మతంలో వివిధ శాఖలకు చెందినవారు యీ సమైక్యం కావటం అవశ్యకం అని గుర్తించి, అన్యోన్య సహకారంతో విశ్వహిందూ పరిషత్ కృషికి తోడ్పడటానికి ప్రయత్నించటం ముదావహం, శుభ సూచకం అని ఆయన చెప్పారు. ఈ కృషి వలన వచ్చే ఫలితం మానవ సమాజ శాంతి సౌభాగ్యాలకు దారి తీయగలదని భావిస్తున్నామన్నారు. హిందువులలో సహనశీలత, జీవితంలో మత దృక్పథాన్ని మన్నించి, దేశ సంస్కృతిని గౌరవించేట్టు వారిలో ఉద్బోధన తీసుకురావటం విశ్వహిందూ పరిషత్తు ఆశయం అని అందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. విపక్ష, సంయమన సహ తత్వాలను పరిషత్తు వ్యతిరేకం అని చెప్పారు. పరిపక్వ జాతి నిర్మాణానికి, దేశభక్తి గౌరవ స్థానం సంపాదించటానికి, హిందూ సమాజ సభ్యులందరినీ ఏకీకృతం చేయటం పరిషత్తు ఆశయాలలో ఒకటని ఆయన తెలియజేశారు.

సంస్థాగత వివాహాల పట్ల సిద్ధాంతికి, ఉదాసీన వైఖరి, అస్పృశ్యత నివారణ ఉద్రిక్తత కలిగించకుండా హిందూమతప్రచారపరిషత్తు ఆశయాలలో కొన్ని అనిఆయనచెప్పారు.

ప్రపంచం అంతటా యీ పరిషత్తుకు 42 శాఖలు కలవనీ, వాటిలో 13 శాఖలు బ్రిటన్‌లో వున్నవనీ అన్నారు. అక్కడ 5 లక్షల మంది హిందువులు వున్నారు. ఇండోనీషియాలోని బాలి ద్వీపంలో సుమారు 40 లక్షల మంది హిందువులు వుంటున్నారు అని ఆయన చెప్పారు.

పరిషత్తు శాఖలున్న దేశాలన్నిటా యువకులైన హిందువులను రప్పించి వారికి శిక్షణ యిచ్చుటకు కార్యక్రమం ఒకటి వున్నదని చెప్పారు. ఇంగ్లండ్, ట్రినిడాడ్‌నుంచి సమర్థులని గయానానుంచి ఒకరిని రప్పించి హిందూ ధర్మంలో వారికి శిక్షణ యివ్వబడుతున్నది.

పిలోస్మాదులను తయారు చేయటం తమ లక్ష్యం కాదనీ, హిందూవులను హిందూ సంస్కృతిని, సాగరతలల ఉత్పన్నమైన ఎరుక పరచటమే తమ లక్ష్యమనీ ఆయన స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు

దృష్ట్యా రెండుకాంగ్రెసు పార్టీలు ఏకం కావాలి

శ్రీమతి అమ్మన్నరాజా ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 16 : భారత జాతీయ కాంగ్రెసు చిహ్నం, శ్రీ సంజీవయ్య అధ్యక్షుడుగా ఉన్న కాంగ్రెసుపార్టికి చెందుతుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా పార్టీ చీలికకు కారణమైన విభేదాలను సరిచేసి రెండు కాంగ్రెసు పార్టీలు ఏకమై భారతజాతీయకాంగ్రెసు అభివృద్ధికి దోహదం చేయాలని మొన్న బి. పత్రికా ప్రకటనలో, శ్రీమతి అమ్మన్నరాజా తెలియజేశారు.

మొదటినుంచి కాంగ్రెసుపార్టి అభివృద్ధికై పాటుపడిన సభ్యురాలుగా తమ విభేదాలను సరిచేసి భారత జాతీయ కాంగ్రెసును బలపరచేందుకు కృషి చేయాలి అని ఆమె పేర్కొన్నారు.

—:o:—

లోక్‌సభలో నవ్వులు

న్యూఢిల్లీ, నవంబరు 16 : కైత్యేమంత్రి ఎయిర్ కండిషన్ సెలూన్‌ను వినియోగించడానికి కిలుకుడ్డాన్ని కొన్ని సాంప్రదాయాలను దృష్ట్యా ఉంచుకుని తాము దానిని వినియోగించడం లేదనీ కైత్యేమంత్రి శ్రీ హనుమంతయ్య నేడు లోక్‌సభలో చెప్పారు.

లేకపోతే మారు బయటకు రావడానికి సిగ్గుపడ్డారు అని సభ్యులు వ్యాఖ్యానించారు.

అంతకు ముందు ఒక సభ్యుడు ప్రత్యేక సెలూనులు విషయం ప్రస్తావించగా కైత్యేమంత్రిని తత్సంబంధమైన ప్రశ్న. అనేసంత వచ్చింది అని సభికుల వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంలో లోక్‌సభ నవ్వులతో నిండింది.

ప్రత్యేక అధికారులచే ప్రత్యేక కోచీల వినియోగంపై పరిమితుల విధింపు

లోక్‌సభలో మంత్రి హనుమంతయ్య హామీ

న్యూఢిల్లీ, నవంబరు 16 : కైత్యేమ అధికారులచే స్పెషల్ సెలూన్‌లు, ఇన్‌స్పెక్షన్ కార్—తనిఖీ కారులలో వారు ఉపయోగించే ప్రత్యేకపు రైలు పెట్టెలు—ల వినియోగాన్ని పరిమితం చేయడానికి ప్రయత్నిస్తామనికైత్యేమంత్రి శ్రీ హనుమంతయ్య నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు. అయితే యీ ప్రత్యేక వాహనాలపై ఆ అధికారులు పర్యటిస్తున్నప్పుడు వారి కుటుంబ సభ్యులు వారి వెంట ఉండడం గురించి కటువుగా ఆలోచించవద్దని ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, అధికారులు పర్యటనలో వున్నప్పుడు వారికి కొన్ని సదుపాయాలు సమకూర్చడానికి ముఖ్యంగా ఆలాంటి సదుపాయాలు లభ్యంకాని స్టేషన్‌లలో ఈ సౌకర్యం సమకూర్చడానికి ఈ వెయ్యిపై చిలుకు ఇన్‌స్పెక్షన్ కోచీలు ఉద్దేశించబడిన పని అయిన తెలిపారు. తనిఖీ పర్యటనలో వున్నప్పుడు అధికారులు తమ భార్యలను మాత్రమే వెంటతీసుకుని పోవడానికి అధికారమున్నదని అయితే తల్లిదండ్రుల వెంట ఒకరిద్దరు పిల్లలు కూడా వెడితే దానిని గురించి కటువుగా ఆలోచించవలసిన అవసరం లేదని ఆయన సెలవిచ్చారు.

ఈ ప్రత్యేక పెట్టెలను మెయిల్‌లకు గాని, పాసెంజర్ రైళ్ళకుగాని తగిలించరని గూడ్సురైళ్ళకు మాత్రమే తగిలిస్తారని మంత్రి అన్నప్పుడు పలువురు కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం తెలుపుతూ కేకలు వేశారు.

అయితే నిబంధన యిదే అయినప్పటికీ తరచుగా ఆచరణలో పెట్టబడడంలేదని మంత్రి వివరించినప్పుడు సభ్యులు శాంతించారు.

ప్రయాణికుల సదుపాయాలకు యిబ్బంది కలిగించాలన్న ఉద్దేశ్యం లేదని ఈ విషయంలో నిబంధనల ఉల్లంఘన జరిగిన సందర్భాలను తమ దృష్టికి తీసుకువస్తే అవసరమైన చర్య గైకొంటామని మంత్రి చెప్పారు.

మున్సిపాల్టీలకు వెంటనే రు 5 కోట్లు మంజూరు

ముఖ్యమంత్రికి చేబ్రోలు హనుమయ్య విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, నవంబరు 16 : ఆంధ్రప్రదేశ్‌లోని 84 పురపాలక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లలో బకాయి పడివున్న రెండు కోట్ల రూపాయలు, దుర్భిక్ష నివారణ కార్యక్రమం క్రింద కేటాయించబడిన కోటి రూపాయలుగాక మరి రెండు కోట్ల రూపాయలు, మొత్తం అయిదుకోట్ల రూపాయలు వెంటనే మంజూరు చెయ్యాలని కోరుతూ రాష్ట్ర పురపాలక సంఘాల అధ్యక్షుల మండలి అధ్యక్షుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య నేటి మధ్యాహ్నం శాసన సభలోని ముఖ్యమంత్రి గదిలో ముఖ్యమంత్రిని కలుసుకుని ఒక విజ్ఞప్తి పత్రాన్నిసమర్పించారు.

మలేరియా నివారణకు సంబంధించి పురపాలక సంఘాలకు యివ్వవలసి ఉన్న 20 లక్షల రూపాయలు బకాయిలు కూడా వెంటనే మంజూరు చేయించాలని శ్రీ హనుమయ్య కోరారు.

శ్రీ హనుమయ్య తమ విజ్ఞప్తి పత్రంలో యిలా తెలియజేశారు : ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష నివారణకు, ప్రభుత్వం సత్వర చర్యలు గైకొన్నందుకు పురపాలక సంఘాల అధ్యక్షుల మండలి ధన్యవాదాలు తెలుపుతున్నది. ఈ దుర్భిక్ష ఛాయలు పల్లెలు కలిసి ఉన్న పట్టణాలపై పడుతూనే ఉన్నాయి. నిరుద్యోగం ప్రబలింది. పేదలు కొద్దిగాధలో అవస్థలు పడుతున్నారు.

పురపాలక సంఘాల ఆర్థిక దుస్థితివల్ల అవి తగిన ఉపశమన కార్యక్రమాలు ప్రారంభించలేక పోతున్నాయి. పురపాలక సంఘాల ఆర్థికస్థితి బాగు చెయ్యడానికి వర్గాలను సూచించవలసిందిగా ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార సంఘం సిఫార్సులను ప్రభుత్వం అమలు పర్చాలి.

పిబ్బందిపై ఖర్చు పెరగడం పురపాలక సంఘాల ఆర్థిక క్లిష్టస్థితికి మూలం. అందువల్ల రహదారులు, నీటి సరఫరా, మురుగు పారుదల, స్కూలు భవనాల పనులను పురపాలక సంఘాలు చేయలేక పోతున్నాయి. ఉపాధ్యాయులకు జీతాలు యివ్వడం కూడా కష్టంగా ఉన్నది.

తెలంగాణాలో లక్రాయి పన్ను రద్దు చేసినందువల్ల వాటి ద్రవ్య వసతి తగ్గిపోయింది. అభ్యుదయ కార్యాలు ఆగిపోయినవి. నగర వాసుల జీవితం దుర్భరమైనది. అందువల్ల ఈ పనులన్నీ చెయ్యడానికి ప్రభుత్వం గ్రాంట్లు బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలి. జన భాషను అనుసరించి తలేలు అయిదు రూపాయలు చొప్పున పల్లెలవలె పట్టణాలకు కూడా ప్రభుత్వం భరాన్ని కేటాయించాలి. అని ఆయన పేర్కొన్నారు.

—:o:—

సుప్రీంకోర్టు తీర్పు

దృష్ట్యా రెండుకాంగ్రెసు పార్టీలు ఏకం కావాలి

శ్రీమతి అమ్మన్నరాజా ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 16 : భారత జాతీయ కాంగ్రెసు చిహ్నం, శ్రీ సంజీవయ్య అధ్యక్షుడుగా ఉన్న కాంగ్రెసుపార్టికి చెందుతుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా పార్టీ చీలికకు కారణమైన విభేదాలను సరిచేసి రెండు కాంగ్రెసు పార్టీలు ఏకమై భారతజాతీయకాంగ్రెసు అభివృద్ధికి దోహదం చేయాలని మొన్న బి. పత్రికా ప్రకటనలో, శ్రీమతి అమ్మన్నరాజా తెలియజేశారు.

మొదటినుంచి కాంగ్రెసుపార్టి అభివృద్ధికై పాటుపడిన సభ్యురాలుగా తమ విభేదాలను సరిచేసి భారత జాతీయ కాంగ్రెసును బలపరచేందుకు కృషి చేయాలి అని ఆమె పేర్కొన్నారు.

—:o:—

Be precise



specify

TOTEM

PRECISION CARBON STEEL
CUT THREAD TAPS • DIES
DIENUTS & TWO-PIECE DIES
HIGH SPEED STEEL
GROUND THREAD TAPS
CUT THREAD DIES



AVAILABLE FROM ACCREDITED STOCKISTS ALL OVER INDIA.

MANUFACTURERS:
FORBES WARRIOR DIVISION
FORBES FORBES CAMPBELL & CO. LTD
Bombay-1.

డి విజయన్ సేల్సు ఆఫీసు.
రాజి బిల్డింగ్,
147, మౌంట్ రోడ్
మద్రాసు —6.
ఫోన్స్: 85652, 85751

TOTEM

FDSB-WD-7

విజయవాడకు ఎక్రెడిటెడ్ స్టాకిస్టు
అమృత్ ఇంజినీరింగ్ కంపెనీ, కాన్వెంటు వీధి, విజయవాడ—1

ముఖ్య ప్రకటన

నూతన సంవత్సరమునకు గొప్ప బంపర్

యు. పి. స్టేట్ లాటరీ

1 వ బహుమతి Rs.10,00,000
(అన్నింటికి కలిపి)

2 వ బహుమతి Rs.2,00,000
(అన్నింటికి కలిపి)

3 వ బహుమతి Rs.25,000

5 సీరిస్‌కు ఒక్కొక్కటిచొప్పున మరియు యింకా వందలాది యితర బహుమతులు

అదనపు ఆకర్షణ

నాలుగు డ్రాలు: 4, 11, 18, 25 డిసెంబరు 1971 లోగాను మరియా తేదీ 1 జనవరి 1972 నాడున్నూ

1 వ బహుమతి రు. 15,000
& ఒక స్కూటర్ లేక దానికి బదులు రు. 3300 లాభం

2 వ బహుమతి రు. 5,000
& ఒక రేడియో లేక ట్రాన్సిస్టర్ లేక దానికి బదులు రు. 500 లాభం

17 వ డ్రా తేది
8—1—72
గోరక్‌పూర్‌నందు జరుగును

టిక్కెట్లు 15 నవంబరు 1971 నుండి అమ్మబడుచున్నవి.

ది డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ లక్నో.

యు. పి. స్టేటు లాటరీయొక్క ప్రముఖ ఏజంట్లు :—
1. శ్రీ రాధేశ్యామ్, ఆర్/ఒ పురిదనివాస, బన్‌డా.
2. ఎస్. ఎస్. హెరిటా (జేల), 102, మోహన్‌సింగ్ పేలస్, ఇర్విన్ రోడ్, న్యూఢిల్లీ.
3. శ్రీ అమ్రిక్‌సింగ్ (న్యూ ఇండియా లాటరీ ఏజన్సీ) మెహర సినిమాఎదురు, లక్నో (ఫోన్ నం: 26134).
4. ఇక్బాల్‌చంద్‌ఖురానా, 3, కుర్షిద్ మార్కెట్, పాడర్‌బజార్, ఢిల్లీ.
5. ఎ. ఎస్. లాటరీ ఏజన్సీ, లక్నో.
6. శ్రీ బి. ఎస్. ధర్, 147/1 బో బజార్ స్ట్రీట్ కలకత్తా—9.
7. శ్రీ జగ్‌పాల్‌సింగ్, స్టాల్ నెం. 28, స్టేషన్ రోడ్, గోరక్‌పూర్.
8. ఎస్. పాల్, 13/1 ఎమ్. జి. రోడ్, కలకత్తా—9.
9. యు. పి. లాటరీ ఏజన్సీ, 67/6 హాలాగంజ్, కాన్‌పూర్.
10. శ్రీ వి. కుమార్, 12—ఎ మహాలామల్ స్ట్రీట్, మెరిన హోటల్‌పెనుక, న్యూఢిల్లీ.

SWANAD VOL 105

హైదరాబాద్‌లో మార్వాడీ హిందీ విద్యాలయం భవనాలు

ముఖ్యమంత్రిచే శంకుస్థాపనోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 16 : హనుమత్‌గంజ్ వద్ద 5.5 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన మార్వాడీ హిందీ విద్యాలయం నూతన భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం శంకుస్థాపనోత్సవం చేశారు. ఉదయ్‌పూర్ మహారాణా భగవతిసింగ్ సభకు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్‌లో హిందీ భాషాభివృద్ధిలో మార్వాడీ హిందీ విద్యాలయం ప్రముఖ పాత్ర వహిస్తున్నదని శ్రీ నరసింహారావు తమ ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు. ఈ విద్యాలయాన్ని కళాశాలగా మార్చడం పట్ల ఆయన హర్షం తెలియజేస్తూ, వాణిజ్య శాస్త్ర అధ్యయనం ప్రాముఖ్యతను గురించి నొక్కి చెప్పారు.

శ్రీ భగవతిసింగ్ అధ్యక్షోపన్యాసమిస్తూ, కళాశాలల్లో సీట్ల కొరత, నిరుద్యోగం వల్ల తీవ్ర సమస్యలు ఉత్పన్నమైనవని అన్నారు. విదేశాలలో పరిస్థితి ఇట్లా ఉండదని

గంటలపంచాంగం

శ్రీ విరోధికృత్ సం. కార్తీక బ. అమావాస్య
1971వ సం. నవంబరు 17 బుధవారం
బుధ: అమావాస్య : 24.00, స్వాతి : ఉ. 8.17, వర్జ్యం: ప. 2.27 మొదలు 4.13 వరకు.

1971వ సం. నవంబర్ 18 గురువారం
గురు : బ. అమావాస్య: ఉ. 7.16, విశాఖ ప. 10.42, వర్జ్యం: ప. 3.03 మొదలు 4.48 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
నరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. కార్తీక బ. అమావాస్య
బుధవారం

విద్యార్థులు : వారి సమస్యలు

—o:o—

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి, వారి కోర్కెలను గురించి రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, విద్యాశాఖ ప్రతినిధులు, విద్యార్థి ప్రతినిధుల మధ్య మంతనాలు జరిగిన అనంతరం ఈ విద్యార్థుల కోర్కెలను గురించి స్థూలంగా ఒక ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని గురించి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పత్రికావిలేఖరులతో గోష్ఠిలో చెప్పారు. అంతేగాక ఈ చెప్పబడుతున్న ఒప్పందం వివరాలను కొన్నింటిని ప్రభుత్వ ప్రతినిధి ఆ అనంతరం వివరించారు. ఇట్లా ఈ వ్యవహారాన్ని సయోధ్యగా పరిష్కరించేయడానికి జరిగిన ఈ కృషిని ప్రశంసించవలసి ఉంది. ఈ రకమైన ప్రయత్నము, కృషి ముందే జరిగి ఉన్నట్లయితే, విద్యార్థులు అనవసరమైన మానసోద్రేకాలకు లోనుకావలసిన అవసరం లేకుండా ఈ వ్యవహారం ఇప్పటికి ముందుగానే ఏదో ఒక పద్ధతిలో తేలిపోయి ఉండేది.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం ప్రకారం డిగ్రీ తరగతులలో ఇంగ్లీషు బోధనాభాషగా కోరేవారిని సాధ్యమైనంతవరకు ఆ రకం తరగతులలో చేర్చుకోవాలన్న విద్యార్థుల కోరికకు అంగీకరించింది. ప్రభుత్వ ప్రతినిధి వివరించినదాన్ని బట్టి విద్యార్థి సంఘాల ప్రతినిధులు 40 మార్కుల నియమానికి స్థూలంగా ఆమోదించినట్లు తెలుస్తున్నది. నిజం ఆలోచిస్తే ఆ నియమం పట్టి అనవసరం. తెలుగు బోధనాభాషగా ఈ తరగతులలోనికి వచ్చేవారందరికీ తెలుగులో ఎన్నిఎన్ని మార్కులు వస్తున్నాయి? అందరికీ 40 మార్కులు, ఆ పైన వస్తున్నాయా? మరి ఇంగ్లీషు దగ్గరే ఈ నియమం ఏమిటి?

అంతేగాక నూతన శాస్త్రాలకు సంబంధించినంతవరకు తెలుగు భాష ఇంకా అభివృద్ధి చెందవలసి ఉంది. అప్పుడుగాని పాఠ్య గ్రంథాలు తగిన విధంగా, సప్రమాణంగా లభ్యం కావు. ఇప్పుడు ఈ పాఠ్య గ్రంథాల వ్యవహారం అంతా ఆది మధ్యాంతాలలో తర్జుమాగానే ఉంటున్నవి. అంతేగాక, ఇచ్చట ఏ కాలంలో పాఠ్యగ్రంథాలు లభ్యం కావడం అన్న సమస్య ఇంకొకటి ఉంది. ఈ రకమైన సమస్యలతో, ఈ బోధనాభాష వివాదంలో విద్యార్థుల చదువులు దెబ్బతినిపోవచ్చు; చదువుల ప్రమాణం ఇప్పటికన్నా గూడా తగ్గిపోవచ్చు.

దేశ భాషలలో శాస్త్రాదిక గ్రంథాలను రచించడంలో ఉన్న కష్టాన్ని సింహళం అనుభవంనుంచి మన రాష్ట్రమే గాక, దేశం గూడా గ్రహించవలసిన అవసరం ఉంది. అచ్చట ఈ తర్జుమాలు మొదలైనవి విశేష ప్రమాణంలో జరగక, విద్యా ప్రమాణాలు పడిపోయే ఎత్తు తటస్థంఅయ్యేసరికి తిరిగి ఇంగ్లీషునే బోధనా భాషగా అవలంబన చేయడానికి అక్కడివారు నిశ్చయించుకున్నట్లు చెప్పబడుతున్నది.

దేశ భాషలను, మాతృభాషలను బోధనా భాషలుగా చేయవలసిందే గాని, మనవంటి దేశంలో అటువంటి సందర్భాలలో రెండు ముఖ్య విషయాలను గమనించవలసి ఉంటుంది. (1) ఈ భాషలకు నూతన శాస్త్రాలను చెప్పడానికి, ఆలోచించడానికి అనువైనంత తాహత్తు, సామర్థ్యం వచ్చేట్లు కృషి చేయడం; (2) "లింక్" భాష. ఈ రెండవ అంశాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఏదో చేసినా అచ్చట అవ్యవస్థ ఏర్పడుతుంది. మొదటి అంశం విషయంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దగ్గరనుంచి అయినా, జరిగిన కృషి ఏమీ లేదు. ఈ లోపం ప్రభుత్వానిది.

ఈ బోధనాభాష విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చివున్న తీర్పును గూడా ప్రభుత్వము, విశ్వవిద్యాలయాలు దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. ఈ బోధనాభాష తీర్పులు ఆ విషయాన్ని సరిగ్గా పరిశీలించింది లేనిది తెలియదు. ఆ పరిశీలన అవసరం అనిపిస్తుంది.

ఈ అన్నింటిని బట్టి ఈ వ్యవహారంలో ఇంతటి చరిత్ర ఇమిడి ఉంది. ఇచ్చట తొందరపడటం కాని, లేక ఈషణ్మాత్రమైన ప్రత్యక్షపు పరోక్షపు బలవంతపు పద్ధతులు గాని అనుసరించి లాభం లేదు. ఎవరికి ఇష్టమయిన బోధనాభాషలో వారిని చదువుకోనియ్యడంకన్నా ప్రశస్తమైన మార్గం లేదు. అనగా మార్కుల నియతిని, ఆ విషయందగ్గర విధించడంలో సబబు గాని, సమంజసం గాని లేదు. అది ఒక విధంగా విచక్షణ చేయడం అన్న అర్థానికి దారితీయవచ్చు.

—o:o—

తూర్పు పాక్ కోస్తా తీరంలో బ్రిటిష్‌నౌకపై కాల్పులు

ముక్తివాహిని దాడి జరిపినట్లు అనుమానం

న్యూఢిల్లీ, నవంబరు 16: గతవారంతంలో తూర్పు కోస్తా తీరానికి సమీపంలో బ్రిటిష్ వాణిజ్యనౌక సెయింట్ ఆల్బన్స్‌పై తుపాకి కాల్పులు జరిగినవని, 49 గుండ్లు పోడ వెలుపలిభాగంపై తగిలినవని బ్రిటిష్ హైకమీషన్ వర్గాలవారు నేడిక్కడ తెలియజేశారు.

ఈ నౌక జనవస్తువులతో కలకత్తా నుంచి తూర్పుబెంగాల్ రేవు అయిన చాల్నాకు వెడుతుండగా ఈ కాల్పులు జరిగినవని, తత్ఫలితంగా ఈనౌక కలకత్తాకు తిరిగి వచ్చిందని ఈ వర్గాలవారు చెప్పారు. ఈ తుపాకీగుండ్లు 19 నౌకలోపలికి దూసుకునివచ్చినట్లు, నౌక కెప్టెన్ తో సంభాషణలు జరిపేందుకు కలకత్తా వెళ్ళివచ్చిన బ్రిటిష్ హైకమిషన్‌కు చెందిన నావికా వ్యవహారాల సలహాదారు చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌కు చెందిన సుందరవన కోస్తా ప్రాంతానికి 32 కిలో మీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లో ఈ సంఘటన జరిగింది.

గత శుక్రవారం రాత్రి 1.10 గంటలకు రెండు చిన్న పడవలు బ్రిటిష్ నౌకను సమీపించినవని, రాత్రి 1.25 గంటలకు బ్రిటిష్ నౌకపై కాల్పులు ప్రారంభించి, 10 నిముషాల సేపు ఆ కాల్పులు కొనసాగించినవని తెలుస్తున్నది. కాల్పుల అనంతరం బ్రిటిష్ నౌక కంకత్తా వైపు తన ప్రయాణమార్గాన్ని మళ్ళించుకునే వరకు ఆ చిన్న పడవలు నౌక వెనుకభాగంలో దాగుకుని వున్నవి.

ముక్తివాహిని ఈ దాడి జరిపినట్లు తాము అనుమానిస్తున్నామని నౌక కెప్టెన్ అన్నారు.

పాక్ సైనిక ప్రభుత్వానికి తోడ్పడేందుకు ఆయుధాలతో తూర్పు బెంగాల్ రేవులకు వచ్చే ఏ నౌకలైనా తమ దాడికి గురికాగలవని ముక్తివాహిని లోగడ హెచ్చరించింది.

—o:o—

షిల్లాంగ్, నవంబర్ 16: మైమెన్‌సింగ్ జిల్లాలో కమలా పూర్ వద్ద గల పాక్ సైనిక స్థావరంపై గెరిల్లాలు మొన్న పెద్దయెత్తున జరిపిన దాడిలో 68 మంది పాక్ సైనికులు మరణించారు.

మారినర్-9: కొన్ని విశేషాలు

పసదేనా, నవంబరు 16 : మారినర్—9 పరిశోధన చేయగల అంశాలను గురించి శ్రీ వాల్టర్ ఫ్రాలిక్ ఇట్లా తెల్పుతున్నారు :

మనుషు లేని ఈ మారినర్—9 అంగారక గ్రహం, దాని రెండు ఉపగ్రహాలను ఫోటోలు, డైమోన్‌లను గురించి మనకు ఇంత వరకు తెలియని ప్రాంతాల, వాటి పరిసరాల ఫొటోలు తీసి పంపుతుంది.

ఈ విధంగా మారినర్—9 మానవులు తనను గురించి, తాను నివసించే ప్రదేశాన్ని గురించి మరింతగా తెలుసుకోటానికి ఉపకరించగల దనటంలో సందేహం లేదు.

మారినర్ ఏ విజ్ఞానాన్ని కనిపెట్టనా ఇంతవరకు నుండు అనిశ్చిత అంశాలను అవి తగ్గించనూవచ్చు. లేదా వాటిని తొలగించనూవచ్చు. పర్తమాన సిద్ధాంతాలను బలపరచనూ వచ్చు. మార్చు జేయనూ వచ్చు.

అంగారక గ్రహంలో తెలివైన, లేక కనీసం ప్రాథమిక ప్రాణికోటి ఉన్న ఆధారాలను మారినర్—9 కనుగొన్నట్లయితే అది అద్భుత ప్రాముఖ్యంగల అపూర్వ వార్త అవుతుంది.

అన్య గ్రహాలలో ఎక్కడి కక్కడనే స్వతంత్రంగా, ప్రాణి ఉద్భవిస్తుందనే ఆలోచనకు, ఈ మూడు విశ్వంలో ప్రాణికోటి ఉనికి సూచకసిద్ధమనే సిద్ధాంతానికి ఇది బలాన్నిస్తుందని అనుకొంటున్నారు. అన్య గ్రహాలలో అట్టి ప్రాణికోటిని గురించి తెలుసుకోటానికి, వీలైతే వాటితో సంబంధాలను ఏర్పాటు చేసుకోటానికి అవసరమైన కృషిని ఇతోధికం చేయటం తప్పదు.

కాని అట్టి ఫలితాలు లభిస్తాయని చెప్పటం కష్టం. మారినర్—9 ఇంతకుముందు పంపిన అన్ని ఉపగ్రహాలకంటే అంగారక గ్రహానికి చేరువగా వెళ్లుతుంది. ఇది అంగారకునికి తొలి కృత్రిమ ఉపగ్రహం కాగలదు. అయినా ఈ వ్యోమనౌక ఆ గ్రహానికి ఎంత చేరువకు వెళ్లినప్పటికి దానిలోని పరికరాలు సామర్థ్యపు పరిమితుల దృష్ట్యా అంగారక గ్రహానికి ఉపరితల ఉపకోటి ఆధారాలను అన్వేషించలేకపోవచ్చు.

అంగారకుని చుట్టూ పన్నెండు గంటల కొకపాలి 800 మైళ్ల ఎత్తునుంచి మారినర్—9 ప్రదక్షిణలు చేస్తుంటుంది. అంగారకుని చిల్లి ఆ గ్రహంమీద ఉండే చిన్నచిన్న వస్తువులను దీనిలోని టెలివిజన్ కెమేరాలు, తరచుగా చిన్నార్లు కనిపెట్టలేకపోవచ్చు.

అయితే అంగారకుని పల్చని వాతావరణంలోని లక్షణాలను మారినర్—9 శాస్త్ర

శ్రీ వాల్టర్ ఫ్రానిక్

పరికరాలు కనిపెట్టగలవు. ముఖ్యంగా ఆ గ్రహంలోని ప్రాణాలు, లేక మొక్కలనుండి వచ్చు వాయువులనుంచి ఇందుకు సంబంధించిన ఆధారాలను శాస్త్రజ్ఞులు కనుగొనే అవకాశం ఉన్నది. ఈ గ్రహం భౌతిక పరిస్థితులను ఉష్ణోగ్రతలను కనిపెట్టే ఇతర యంత్రాలు పనిచేయడంతో జీవకోటి ఉనికికి తగిన తేమ సౌర రేడియేషన్ ఇతర ప్రకృతి ప్రమాదాలనుంచి రక్షణ అక్కడి ఉన్నదీ లేనిదీ తెలుసుకోవచ్చు.

భూమిమీద రేడియోటెలిలో అంగారక వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టించి చేసిన ప్రయోగాలలో ఒక విషయం తేలింది. భూగోళపు ప్రాథమిక దశలో ఇక్కడి ఉన్న ధాతువులు అంగారకునిలో ఉత్పత్తి అవుతాయేమో, వాటినుంచి జీవకణాలూ, వాటినుంచి ప్రాణులు సృష్టి అవుతాయని తేలింది.

అంగారక గ్రహాన్ని సమగ్రంగా తెలుసుకోటానికి చిరకాలంగా జరుగుతున్న కృషిలో మారినర్—9 తాజా ప్రయత్నం. ఇది ఆత్యాధునిక ఉపగ్రహం.

తరతరాలుగా మానవుడు అంగారకగ్రహాన్ని గురించి తెలుసుకోటానికి, దానితో సంబంధం పెట్టుకోటానికి ఉబలాటపడినవి పోస్యాన్పర మ్మైనఆలోచనలు ఎన్నిటినోచేస్తూవస్తున్నాడు.

1965 లో అమెరికా ప్రయోగించిన మారినర్—4 ఉపగ్రహం తొలిసారిగా అంగారక గ్రహానికి 6118 మైళ్ల దూరానికి వెళ్లింది. 1969 లో మారినర్ 6, 7 ఉపగ్రహాలు ఇంకా దగ్గరగా — 2,100 మైళ్ల సమీపానికి వెళ్ళి పోటోలు తీశాయి. ఇవన్ని పరిశీలనలు జరిపాయి. ఆ విధంగా ఆ గ్రహాన్ని గురించినవిజ్ఞానంక్రమంగాపెరుగుతూవచ్చింది.

అంతరిక్షంలో అంగారక గ్రహానికి వెళ్లే దారి ప్రయాణంలో ఇప్పటి విజ్ఞానాన్ని మెరుగు పరచటానికి, దాని జాగ్రఫీని నిర్ణయించటానికి, ఆ గ్రహ అంతర్గత నిర్మాణాన్ని గురించిన సమాచారం సేకరించటానికి, దాని నిత్య వాతావరణ పరిస్థితులు, ధూళి తుపాన్లు, ఋతు, వర్ణ మార్పులవంటిఅంగారక అద్భుత లక్షణాలు కనిపెట్టటానికి పనికి వచ్చే శాస్త్ర సమాచారాన్ని మారినర్—9 సంగళదను కొంటున్నారు.

ఈ రకం సమావేశం, పరిశీలన సహాయంతో శాస్త్రజ్ఞులు అన్య గ్రహాలకు సంబంధించిన కొత్త శాస్త్రం విషయంలో పరిశోధనలు జరుపవచ్చు. ఈ పరిశోధనలపరంగా భూమి, అన్య గ్రహాల మధ్య తులనాత్మకత గురించిన పరిశీలనలు జరుగుతాయి. అట్లాగే భూమి, అంగారక గ్రహాల మధ్య జరిగే తులనాత్మక పరిశీలనల ద్వారా శాస్త్రజ్ఞులు, భూవాతావరణం, శీతోష్ణాలు, భూకంపాలు, మారుతున్న అయస్కాంత క్షేత్రాలు గురించి ఇతోధికంగా తెలుసుకొంటారు.

బంగ్లా సమస్యపై విదేశాలలో సంపూర్ణ అవగాహన

పార్లమెంటులో ప్రధాని ప్రకటన: శరణార్థులకు ఇతోధిక సహాయం లభించవచ్చునని సూచన

న్యూఢిల్లీ, నవంబరు 16: తాను విదేశాలలో జరిపిన పర్యటన సంతృప్తికరంగా ఉన్నదని బంగ్లాదేశ్ సమస్యలోగల మూలకారణాలను ఆయాదేశాలవారు అర్థం చేసుకున్నారని రాజకీయ పరిష్కారం అవసరమన్న విషయాన్ని కూడా పెక్కుమంది గుర్తించారని, అక్కలాది బంగ్లా శరణార్థులకు మరింత ఉదారంగా సహాయం చేయడానికి విదేశాలవారు అంగీకరించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తూ వివరించారు.

ప్రపంచ రాజ్యాల సానుభూతి, రాజకీయ మద్దతు ఎంతగా లభించినప్పటికీ, భారత్, బంగ్లాదేశ్ ప్రజలు తమపై బరువును తాపే మౌలిక తప్పదని ప్రధాని తమ ప్రసంగంలో అన్నారు.

తమ పర్యటన వలన పాశ్చాత్యదేశాలతో పారిశ్రామిక, సాంకేతిక, శాస్త్రీయ రంగాలలో కొత్త సహకారాలకు అవకాశం లభించినట్లు కూడా శ్రీమతి ఇందిరాగాంధి చెబుతూ, భారత్ యూరప్ సమిష్టి విధాన సంబంధాలు విస్తృత ప్రాతిపదికపై ఏర్పాటు కావాలని బెల్జియం, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలు భావిస్తున్నట్లు అన్నారు.

1965లో పాక్ దురాక్రమణ సమయంలో బ్రిటన్, భారత్‌ల మధ్య చెడిపోయిన సంబంధాలు యిప్పుడు బ్రిటన్‌లో తమ పర్యటనవల్ల మెరుగు పడినట్లు కూడా తమ ప్రసంగంలో ప్రధాని అన్నారు.

లోక్‌సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటనలో ఇలా పేర్కొన్నారు :

బెల్జియం, ఆస్ట్రియా, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, పశ్చిమజెర్మనీ దేశాలలో పర్యటన ముగించుకుని యిప్పుడు తిరిగి వచ్చాను. ఆ యా దేశాల అధ్యక్షులను ఇచ్చి పుచ్చుకునే పద్ధతి అనుసరించి యీ దేశాలలో అధికార పర్యటన జరపాలనే నిర్ణయం చాలా కాలం క్రిందటే జరిగింది. ప్రసిడెంట్ నిక్సన్, ప్రధానమంత్రి హీత్ 1970 లోను, ఛాన్సెలర్ కిసింగర్ 1969 లోను, ప్రెసిడెంట్ పాంపిడో ప్రధానమంత్రిగా వున్నప్పుడు మన దేశంలో పర్యటించిన సంగతి సభవారికి గుర్తు వుండే వుంటుంది. అయితే మన సార్వత్రిక ఎన్నికల మూలంగా నా పర్యటన ఆలస్యం అయింది.

బంగ్లాదేశ్‌లోను, పశ్చిమ పాకిస్తాన్‌తో సరిహద్దు పొడవునా తీవ్రపరిస్థితి నెలకొని వున్నప్పటికీ మనపై మోపబడిన యీ భారాన్ని లోలగించుటకు చేయవలసిన ఏ ప్రయత్నాన్ని విడవకుండా వుండాలనే ఆయన చిత్తశుద్ధిని ఋజువు చేసుకొనుటకు మన భద్రతకు ముప్పు తేచ్చేందుకు ఏవో నెపములను చూపాలని ప్రయత్నించేవారిని నిరుత్సాహపరచటానికే నేను యీ పర్యటనకు పూనుకొన్నాను. జాతీయ ప్రమాదం ఏర్పడి వున్న స్థితిలో మన ప్రజల ధైర్యం విశ్వాసం మన పార్టీల అన్నిటి సమైక్యత యీ పర్యటన జరుపుటకు నాకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించినవి.

నా పర్యటన వలన ప్రపంచంలో ముఖ్యమైన మార్పులు వస్తున్నవి తరుణంలో ఆ దేశాల ప్రభుత్వాధినేతల తోను, ప్రజా నాయకులతోను అభిప్రాయాలను పరస్పరం తెలుసుకొనేందుకు అవకాశం కలిగింది. ప్రపంచ సమస్యల పైన, ద్విపాక్షిక సంబంధాల పైనా, బంగ్లాదేశ్ పరిస్థితి పైన దానివలన మన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థకు ఏర్పడిన బెడద గురించి యీ ప్రాంతంలో శాంతికి ఏర్పడిన ముప్పు గురించి మన అభిప్రాయాలను వారికి తెలియచేసే అవకాశం కలిగింది.

విదేశాలలో నేను జరిపిన చర్చలుకొన్ని బంధాలు దెబ్బతిన్నవి. ఇవి నా పర్యటనవల్ల ఇప్పుడు పునరుద్ధరించ బడినవి.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ తో నా చర్చలు సానుభూతి పూర్వకంగా జరిగినవి. ఆయన తన ప్రజలు యుద్ధాన్ని కోరుకోవటం లేదని, అమెరికా ప్రజలు ఆ యుద్ధం నుండి బయటపడి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారని అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు.

అమెరికా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఆ దేశపు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వున్నవని నేను అభిప్రాయపడ్డాను. ఆ చర్యలు ఆ దేశపు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వున్నవని నేను అభిప్రాయపడ్డాను. ఆ చర్యలు ఆ దేశపు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వున్నవని నేను అభిప్రాయపడ్డాను. ఆ చర్యలు ఆ దేశపు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వున్నవని నేను అభిప్రాయపడ్డాను.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ తో నా చర్చలు సానుభూతి పూర్వకంగా జరిగినవి. ఆయన తన ప్రజలు యుద్ధాన్ని కోరుకోవటం లేదని, అమెరికా ప్రజలు ఆ యుద్ధం నుండి బయటపడి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారని అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ తో నా చర్చలు సానుభూతి పూర్వకంగా జరిగినవి. ఆయన తన ప్రజలు యుద్ధాన్ని కోరుకోవటం లేదని, అమెరికా ప్రజలు ఆ యుద్ధం నుండి బయటపడి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారని అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు. అమెరికా ప్రజలు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో ఏడు పితవాద పార్టీల కలయిక

భుట్టో పీపుల్స్ పార్టీకి గొడ్డలిపెట్టు

లాహోర్, నవంబరు 16 : పాకిస్తాన్‌లో ఏడు మితవాద పార్టీలు ఏకమై, పార్లమెంటరీ వ్యవహారాలలో సమైక్య పార్టీగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాయి.

వచ్చే నెలలో ప్రజాప్రతినిధులకు ప్రభుత్వాధికారం బదిలీఅయ్యే పక్షంలో: ఆ అధికారాన్ని చేబట్టాలన్న లక్ష్యంతో ఈ ఏడు పార్టీలు సమైక్యమైనాయి.

జాతీయ అసెంబ్లీలో (పార్లమెంటులో) సమైక్య పార్టీగా వ్యవహరిస్తూ, ఉమ్మడి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామని ఏడు పార్టీల నాయకులు సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు.

పాకిస్తాన్ ప్రధానమంత్రి పదవిని తూర్పు పాకిస్తానికి ఇవ్వాలని, అలా చేసినప్పుడే, తూర్పు పాకిస్తాన్ ప్రజలలో నిస్పృహ తొలగి జాతీయ సమైక్యతకుతోడ్పడగలదని మౌలానా అమాన్ అన్నారు.

ఈ కొత్త సమైక్యపార్టీ భుట్టో పీపుల్స్ పార్టీకి గొడ్డలిపెట్టుగా పరిణమించవచ్చునని రాజకీయ అభిజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

పాకిస్తాన్‌లో మెజారిటీ పార్టీగా ప్రభుత్వ అధికారం తమకే సంక్రమించాలని భుట్టో నాదిస్తున్నారు.

రాయిటర్ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు :

ఏడు పార్టీల కూటమికి ఇప్పుడు జాతీయ శాసనసభలో 84 స్థానాలున్నవి. భుట్టో పీపుల్స్ పార్టీ బలం 94.

దేశ పరిపాలనాధికారాన్ని డిసెంబరు 7న టికి ప్రజాప్రతినిధులకు బదిలీ చేస్తానని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ వాగ్దానం చేసి ఉన్నారు.

ఈ ఏడు పార్టీల కలయికతో ఏర్పడిన పార్టీకి యునైటెడ్ కౌంసిలన్ పార్టీ అని పేరుపెట్టారు. తూర్పు పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి 75 ఏళ్ల వృద్ధ పార్లమెంటేరియన్ శ్రీ నూరుల్‌అమీన్‌ను దీనికి నాయకుడుగా ఎన్నుకున్నారు. నూరుల్ అమీన్ డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షుడు కూడా.

ఈ సమైక్య పార్టీలో వున్న ఏడు రాజకీయ పక్షాలు ఇవి — ముస్లిం లీగులోని మూడు వర్గాలు, జమాత్—ఇ—ఇస్లామి, జమయత్—ఉల్—ఉలేమా—ఇ—పాకిస్తాన్ మార్క్సిజ్—జమయత్—ఉల్—ఉలేమా—ఇ ఇస్లామ్ (దీనినే తూర్పు పాకిస్తాన్‌లో నిజామ్—ఇ—ఇస్లాం అని పిలుస్తారు.) పాకిస్తాన్ డెమోక్రాటిక్ పార్టీ.

వచ్చే నెల తూర్పు పాకిస్తాన్‌లో జరుగనున్న 20 ఉపఎన్నికల ఫలితంగా సమైక్య కూటమి బలం 100 వరకు పెరగవచ్చు. ఈ ఉప ఎన్నికలలో మితవాద పార్టీలకు 16 స్థానాలు లభిస్తాయని అటు వామపక్షాలకు చెందినవారు, ఇటు దక్షిణపక్షాలకు చెందినవారు కూడా అంటారు. పోతే పీపుల్స్‌పార్టీకి మిగిలేవి 4 స్థానాలు మాత్రమే. ఈ నాలుగు భుట్టో పార్టీ గెల్చుకుంటే మితవాద పక్షాల ఐక్యకూటమికి జాతీయ శాసనసభలో రెండు స్థానాలు మెజారిటీ ఉంటుంది.

తమపార్టీల కలయికవల్ల మితవాదులలో సమైక్యత ఏర్పడి, దేశంలో ఇస్లామిక్‌ధర్మం పూర్తిగా చెల్లుబడి అవుతుందని శ్రీ నూరుల్ అమీన్ అన్నారు.

భుట్టో అభిప్రాయం తెలుసుకుండ మంటే ఆయన దొరకలేదు. అయితే పీపుల్స్‌పార్టీ సమాచార విభాగం కార్యదర్శి శ్రీ కౌసర్ వియాజీ ఈ ఐక్యకూటమి పనిచేసేది కాదని అధికారం చేజిక్కించుకోవాలన్న తహ తహ తప్ప వీటికి చిత్తశుద్ధి లేదని అన్నారు.

సమితిలో చైనా ప్రతినిధి తొలిప్రసంగం

1 వ పేజీ తరువాయి

హక్కు లేదు.

సమితిలో రెండు చైనాలను సృష్టించాలని జపాన్ ప్రభుత్వంతో కలసి అమెరికా కుట్ర పన్నింది. కాని అమెరికా ప్రయత్నాలు పూర్తిగా వోడింపబడినవి. అమెరికా వాటమి విదేశాంగ విధానంలో మాహా చేపట్టిన విప్లవ పంథాను, ప్రపంచంలోని యావన్మంది ప్రజలకు ఘన విజయం.

అణ్వస్త్రాలు లేని దేశాల ప్రమేయం లేకుండా తెర మరుగున జరుగుతున్న అణ్వస్త్ర నిరాయుధీకరణ చర్చలలో చైనా ఎన్నటికి పాల్గొనబోదు. చైనాకు అణ్వాయుధాలు ఇంకా పరీక్షించే దశలోనే వున్నవి. చైనా తన అణ్వాయుధాలను దేశ రక్షణ కోసమే తయారు చేసింది. అంతే కాదు అణ్వస్త్ర రాజ్యాల గుత్తాధిపత్యాన్ని చేదించే ఉద్దేశ్యంతో కూడా చైనా అణ్వాయుధాలు తయారు చేస్తున్నది.

తైవాన్ చైలో ఒక రాష్ట్రం. తైవాన్‌లో వున్న 140 లక్షల మంది ప్రజలు మా హోదారులే. తైవాన్‌ను విముక్తి చేయాలన్న మా లక్ష్యాన్ని ప్రపంచంలోని ఏ శక్తి అడ్డుకోజాలదు.

సామ్రాజ్యవాదం గర్హనీయమైనది. అధిపత్య రాజకీయాలకు మేము వ్యతిరేకులం. పెద్ద రాజ్యాలు చిన్న దేశాల పై పెత్తనం చెలాయించడాన్ని మేము వ్యతిరేకిస్తాం.

ఐక్యరాజ్యసమితి వ్యవహారాలను గుత్తకు తీసుకోడానికి, కుమ్మక్కు చేయడానికి అగ్ర రాజ్యాలకు అవకాశమివ్వరాదు. ఈ విషయాన్ని అమెరికా, రష్యాలను దృష్టిలో పెట్టుకుని ఆయన చెప్పారు.

ఒకటి రెండు అగ్రరాజ్యాలు ఆయుధాలను విపరీతంగా తయారు చేస్తున్నవి. యుద్ధ సన్నాహాలు చేస్తున్నవి. అణ్వస్త్రాలను తీవ్ర సాయిలో అభివృద్ధి చేస్తున్నవి.

ముజిబుర్ విడుదల తర్వాతనే చర్చలు

పాశ్చాత్య నాయకులకు చెప్పినట్లు ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16 : పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌కు బంగ్లాదేశ్ ప్రజా నాయకుడు ముజిబుర్ రహ్మాన్‌కు మధ్య చర్చలు సాగనివి అంటే, ముందు షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను విడుదలచేసి, స్వేచ్ఛగా ఆయన పరిస్థితిని ఆకళింపు చేసుకున్న తర్వాతనే ఆ చర్చలు సాధ్యమవుతాయని తాను ఇటీవల పాశ్చాత్యదేశాలనాయకులకు స్పష్టంగాచెప్పానని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇవాళ ప్రతిపక్ష నాయకులకు వివరం చేసినట్లు తెలిసింది.

షేక్ ముజిబుర్ జీవించి ఉన్నారో లేదో తనకు ఖచ్చితమైన సమాచారమేదీ తెలియలేదని కూడా ప్రధానమంత్రి ప్రతిపక్ష నాయకులతో అన్నట్లు తెలిసింది.

బంగ్లాదేశ్‌లో పాకిస్తానీ చర్యలవల్ల భారత దేశానికి శరణార్థుల సమస్య ఏర్పడింది. ఈ సమస్య పరిష్కారంలో ఆసక్తిగల దేశంగా, పాకిస్తాన్ అధ్యక్షునికి, ముజిబుర్‌కు మధ్య ఏవైన చర్చలు సాగనీతే భారతదేశం కూడా ఆ చర్చలలో పాల్గొనాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ పి. కె. దేవ్ సూచించారు.

ప్రధానమంత్రి మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ, పాశ్చాత్య దేశాల నాయకులు పాకిస్తాన్‌తో యుద్ధం రాకుండా చూడమని తనకు సలహా ఇచ్చారని, బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారానికి ప్రయత్నించవలసిందిగా యాహ్యాఖాన్‌కుతామే (పాశ్చాత్య నాయకులు) శాయశక్తులా వచ్చి కోరుతామని కూడా హామీ ఇచ్చినట్లు ప్రధాన మంత్రి తెలియచేశారు.

బంగ్లాదేశ్‌పై త్వరగా గుర్తించడం అవసరమని జనసంఘ్ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ నొక్కి చెప్పగా, సమయం వచ్చినప్పుడు గుర్తించడం జరుగుతుందని ప్రధానమంత్రి జవాబు చెప్పారు.

ప్రతిపక్ష నాయకుల ప్రశ్నలకు ముందుగా ప్రధానమంత్రి పాశ్చాత్య నాయకులతో తన సంప్రతింపులను గురించి సమీక్షగా చెప్పారు.

సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ శ్యామనందన్

మానవుని బలహీనత తొలగితే మతం పటిష్ఠమవుతుంది

విశ్వ హిందూపరిషత్ అధ్యక్షుని ఉద్ఘాటన

ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాద్, నవంబరు 16: మతం మానసిక శాంతిని సమకూరుస్తుందని మతం బలహీన పడ్డందున్న అభిప్రాయంతో తాను ఏకీభవించడం లేదని అఖిలభారత విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు ఉదయపూర్ మహారాజా భగవత్‌సింహజీ ఇక్కడ పేర్కొన్నారు. విశ్వ హిందూ పరిషత్ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

మానవునిలో బలహీనత ప్రవేశించినప్పుడు, అందువల్ల మానవునిలోగల బలహీనత తొలగించగానే మతం శక్తివంతమవుతుందని ఆయన అన్నారు. భారతదేశంలో ఇప్పటికే 82 శాతం హిందువులు ఉన్నారు. ప్రజలలో బలహీనత ప్రవేశించడంవల్ల వారికి ఆత్మ విశ్వాసం లేకుండా పోయిందని ఉదయపూర్ మహారాజా అన్నారు.

తమ విదేశీ పర్యటనానుభవాల ప్రస్తావిస్తూ, పశ్చిమ రాష్ట్రాలలో ప్రజలకు మానసిక శాంతి లేకపోవడం గోచరిస్తుందన్నారు.

వారు చిత్తశాంతినిలన్వేషిస్తుంటారన్నారు. ఆ అన్వేషణలోనే వారు హరేకృష్ణ మార్గాన్ని అనుసరించారు. లండనులో 200ల మంది ఇంగ్లీషువారు, ఫ్రెంచివారు ఈ హరేకృష్ణ మార్గాన సాధన సాగిస్తున్న అంశం ఆయన ప్రస్తావించారు. హిందూమతం అనేదిగా ఉన్నదని ఇస్లాము 1500 సంవత్సరాల నాటదనీ, క్రైస్తవమతము 2500ల సంవత్సరాల నాటదనీ మహారాణా పేర్కొన్నారు. మతం పటిష్ఠమైనది. ప్రజలను జాగ్రతం చేయవలసిన బాధ్యత పరిషత్‌పైన ఇతరులపైన ఉన్నదన్నారు.

సమస్యలలో గల విశేషాలను ప్రస్తావిస్తూ వాటిని ప్రతివారు వినియోగించుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాఖ వారు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

హిందూమతం క్రైస్తవ సంబంధమైన మతమని, ఆ మత పరిరక్షణ, శాశ్వతత్వం విశ్వహిందూ పరిషత్ కర్తవ్యంగా సదస్సును ప్రారంభించిన గాయత్రి పీఠాధిపతులు శ్రీ విద్యాశంకరభారతిస్వామి పేర్కొన్నారు.

హిందువులను యితర మతాలలోకి మార్చడం సముచితంకాదని, దానిని అరికట్టాలని స్వామీజీ అన్నారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరిగిన విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధుల సభకు రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షత వహించారు. వివిధప్రాంతాల నుండి 1500ల మంది ప్రతినిధులు హాజరయినారు.

గత రెండు శతాబ్దాలలోను అనేకమంది పాశ్చాత్య మేధావులు హిందూ మతంపట్ల ప్రేమను వ్యక్తపరచి దాన్ని అనుసరించారని శ్రీ పురుషోత్తం అన్నారు. మేధావులు గల చోట్ల హిందూమతం ప్రబలిందని, అజ్ఞానం గల చోట్ల క్రైస్తవమతం వ్యాప్తి చెందినదని అభిప్రాయాన్ని ఆయన వివరించారు.

హిందూబోధన: ప్రజలకు వివరించడం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. రాజకీయమైన కారణాలవల్ల హిందూమతం విపరీతమైన స్థితికి వచ్చిందన్నారు. వేయి సంవత్సరాల దాస్యంవల్ల తమ తక్కువ వారమనే భావం హిందువులలో కల్గిందన్నారు. అయితే స్వాతంత్ర్యం రావడంతో పరిస్థితి మారింది.

శాస్త్ర విజ్ఞానం (సైన్సు) అనేది అంతర్జాతీయ మైనది అని సైన్సు పరిణామాలతో క్రైస్తవ మతానికి ఎట్టి సంబంధంలేదని గుర్తించు కోవలని అన్నారు.

హరిజనులలోను, గిరిజనులలోను మత సంబంధమైన వాతావరణం కలుగచేయడానికి పరిషత్ సభ్యులు కృషి చేయాలన్నారు. జైళ్ళలో, ఆసుపత్రులలో, హాస్టళ్ళలో మత సంబంధమైన వాతావరణం నెలకొల్పాలన్నారు.

శ్రీ కృష్ణదత్ తదితరులు ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ నివేదిక చదివారు. సభ్యత్వాన్ని 25000ల మేరకు పెంచవలెనన్న సంకల్పం కలదన్నారు.

—:o:—

ఆంధ్ర–తెలంగాణా ప్రజల మధ్య సంఘర్షణ లేదు

ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 16: ఆంధ్ర లోను, తెలంగాణాలోను, నేను ఈ మధ్య చేసిన పర్యటనలో నా ఎడ ప్రజల చూపించిన ప్రేమను మర్చిపోవడం కాకు ఎంతో ఆనందము కలిగించినవి. వారు చూపిన ప్రతి హావభావము, ఉభయ ప్రాంతాల ప్రజల ఎడ సంఘర్షణ సంతమాత్రము లేదని బుజువు అయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తాము ఈ మధ్యన జరిపిన పర్యటన గురించి విలేఖరులకు తెలియజేశారు.

రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకొనే అన్నిచర్యలను వారు అన్ని విధాల ప్రదక్షిణ పూర్వకంగా బలపరచగలరని వ్యక్తపరుచునదని ఏ ముఖ్యమంత్రి గాని ఇంతకన్నా కోరేది ఏమి ఉంటుందనిఆయన తెలియజేశారు.

డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్ర స్థాయిక సంక్షేమ సమావేశం జరగలదని ఎయిలో హరిజన గిరిజన సంక్షేమ కార్యాల పరిక్ష, వెనుకబడిన జాతుల అభ్యుదయ కార్యక్రమాలు పర్యవేక్షించబడగలవని అన్నారు.

ఆకాశవాణి

గురువారం నవంబరు 18

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

విశాఖపట్నం :322.6 మీ
కడప :333.3 మీ

సా. 5.30 నుండి రా. 10.30 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలపిట్టలు 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాఠం 7.45 లలిత సంగీతం 8.20 విజయవాడవారి

మ. 11.45 పాఠశాలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 క్లాసికల్ 1.30 గాత్రం 2.10 చిత్రసీమ

సా. 5.30 వయోలిన్ 5.55 ప్రసార విశేషాలు 6.30 గ్రామలక్ష్మి 7.00 అనగ అనగ 7.15 ఇల్లూ వాకిలి 7.30 సీరు కోడిన పాటలు 8.15 లలితసంగీతం 8.30 కుటుంబ నియంత్రణ 8.45 జానపద గేయాలు 9.30 రసమంజరి 10.00 క్లాసికల్ 10.30 జనగణమన.

దరాబాద్-బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40 తుంగభద్ర తేరేనాం 7.35 సుగంధగీత్ 8.00 ఫిల్మ్‌గానే 8.00 పాశ్చాత్య సంగీతం 8.20 ఫిల్మ్‌గానే 9.00 ఫయూల్

మ. 2.00 వయోలిన్ 2.20 ఫిల్మ్‌గానే 2.50 సుగంధసంగీత్

సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మ్‌గానే 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 భారతదర్శిని 7.50 ఈవారం విశేషాలు 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

విశాఖపట్నం :322.6 మీ
ఉ. 6.00 నుండి 9.00 వరకు
మ. 11.45 నుండి 2.30 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలపిట్టలు 6.50 గోటువాద్యం 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాఠం 7.45 సుబద్ధసంగీత్ 8.20 క్లాసికల్

మ. 12.05 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడిపంటలు 1.30 క్లాసికల్ 1.20 చిత్రతరంగిణి 2.10 గాత్రం

సా. 5.30 హైదరాబాద్‌వలె 5.55 స్థానిక ప్రకటనలు 6.15 గ్రామలక్ష్మి 6.30 నవరస 6.45 చిత్రతరంగిణి 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.15 లలితసంగీతం 9.30 రసమంజరి 10.00 వి. టి. కనకదుర్గ: గాత్రం 10.30 జనగణమన.

మద్రాసు

(416.7 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.00 తమిళమనం 7.30 గీతమంజరి 7.45 ఆకాశవాణి వాద్యబృందం 9.00 విరామసంగీతం 9.04 చిత్రగానం

మ. 12.00 ప్రత్యేక కార్యక్రమము 12.04 గాత్రం 12.50 తిరుమురై కచేరీ 1.50 విరామసంగీతం 2.10 గాత్రం 2.30 ఎమ్. నీలకంఠఅయ్యర్

సా. 5.00 వాద్యసంగీతం 5.04 గాత్రం 6.00 విరామసంగీతం 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.25 వాడోడి కథై 8.00 ఎ. ఎల్. జెల్లా: గాత్రం 9.15 సంస్కృత కార్యక్రమము 9.30 రూపకం 10.00 చిత్రగానం 11.04 జనగణమన.

ఈ సంవత్సరాంతానికి ఆహార ధాన్యాల దిగుమతికి స్వస్తి

లోక్‌సభలో మంత్రి షిండే పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 16: ఈ సంవత్సరాంతానికి పి. ఎల్. 480 ఒప్పందం కింద ఆహార ధాన్యాల దిగుమతులను ఆపివేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి వున్నట్టు మళ్ళీ లోక్‌సభలో పునరుద్ఘాటించారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రశ్నకు వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే వ్రాతమూలకమైన సమాధానమిస్తూ, 1970–71 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 1125 లక్షల టన్నుల మేరకు పుంజుకోగలదని, దేశం అవసరాలను తీర్చడానికి ఇది సరిపోగలదని అన్నారు.

మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దేశంలో ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వున్నదన్నారు.

హైదరాబాదు, నవంబరు 16: జాతీయ బాలానంద దినోత్సవాల సందర్భంలో ఆంధ్ర బాలానంద సంఘం వారు బాలానందవోలులో సాంస్కృతిక ప్రదర్శనలు జరిపారు.

ఆ రోజు ఉత్సవాలకు ప్రత్యేక ప్రముఖ్యఅతిథిగా వచ్చారు. శ్రీమతి న్యాయపతి కాంతేశ్వరమ్మ సభికులకు స్వాగతం ఇచ్చారు. శ్రీ న్యాయపతి రాఘవరావు వందన సమర్పణ చేశారు.

షికార్‌పూర్ సరిహద్దులో మళ్ళీ పాక్ కాల్పులు

కృష్ణనగర్ నవంబర్ 16: 24 గంటల విరామం అనంతరం పాకిస్తానీ సేనలు నాడియా జిల్లాలో షికార్‌పూర్ సరిహద్దులో మొన్న రాత్రి మళ్ళీ కాల్పులు ప్రారంభించినవి. మళ్ళీ ఉదయం వరకు ఈ కాల్పులు కొనసాగినవి.

భారత సరిహద్దు భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపి పాకిస్తానీ శిబిరాలపై దాడి నిర్వహించినవి.

భారత్ వైపున ఎవరూ గాయపడలేదని నాడియా జిల్లా మేజిస్ట్రేటు ద్వారా తెలుస్తున్నది.

శ్రీమతి సంగళాంబ, హైదరాబాద్ సిటీ ఫస్ట్ అడిషనల్ సెషన్సు జడ్జి, అర్వద్ అనే అబ్దుల్ బాకీకి నలుగు సంవత్సరాల కఠిన శిక్ష, రు 100ల జరిమానా మరియు హత్యా ప్రయత్నానేరం కింద విధించారు. పీర్‌జాక్‌కు చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. గోవిందరెడ్డి కేసు దర్యాప్తు చేశారు. శ్రీ శ్రీపతిరావు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు నడిపారు.

కుస్తియా జిల్లాలో పట్టణాల దిగ్బంధం

విమోచనదళాల పర్యటన

ముజిబ్‌నగర్, నవంబరు 16: కుస్తియా జిల్లాలోని అనేక పట్టణాలను విమోచనదళాల సంకలబంధంలో ఇరికించారు. ఉప్పొర్యక పోలీసు ఈ ప్రాంతం కొరకు పోలీసు ఏజెంటు స్థానికి చేరుకున్నదని విమోచన దళాల ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈజిల్లాలోని దర్వాన్, జజ్ నగర్‌లను విమోచన దళాలు చుట్టుముట్టినవి. కైదరి నదిని దాటి ఇప్పుడు సెహర్‌పూర్ సమీపానికి పురి కొస్తున్నదళాలు చేరుకున్నవి.

ఈజిల్లాలో రైల్వే లైన్లను రైలుల్లను విధ్వంసం చేశారు.

పాక్ దళాలు నైతికంగా దెబ్బతిని, నిస్పృహలో కనిపించిన ప్రతి గ్రామాన్ని తగలబెడుతున్నట్లు సమాచారం చేరింది. పాక్ దళాలు, రజాకార్లలో విశ్వాసాన్ని కోల్పోయిన పని కూడా ఇదేవారం చేరింది.

పాక్ సైనికాధికారులు కమ్యూనికేషన్ ఇబ్బందులనే గాక, ఆర్థిక చిక్కులను కూడా ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు మూసివేయబడినవి. కోర్టులు, ప్రభుత్వ కార్యాలయాలు సక్రమంగా పని చేయడం లేదు.

అగర్తలా, నవంబర్ 16: పాకిస్తానీ సైనికులు ఇటీవల జెలోనియా పట్టణంపై రెండుసార్లు శతఘ్నులతో కాల్పులు జరిపారు. ఒక వ్యక్తి గాయపడ్డాడు.

బాలట్ పత్రాల తనిఖీకి రాజ్‌నారాయణ్ దరఖాస్తు త్రోసివేత

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి తీర్పు

అలహాబాద్, నవంబరు 16: రాయబరేలీ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సందర్భంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి అనుకూలంగా పడిన బాలట్ పత్రాలను తనిఖీ చేయవలసిందిగా సోషలిస్టు నాయకుడు శ్రీ రాజనారాయణ్ వెల్లడించిన దరఖాస్తును అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బ్రహ్మజీత్ విర్క్ త్రోసివేశారు.

శ్రీమతి గాంధీకి అనుకూలంగా అధిక సంఖ్యలో వోట్లు పడిన తీరును సవరిస్తే బాలట్‌పత్రాలలో శ్రీమతి గాంధీ పేరుపక్క గుర్తించబడిన సిరా అవుపడాక గుర్తు మసిపెట్టితో వెలుబడినదిగా కాక యంత్రపు వోయడంతో వెలుబడినదిగా తమ పోలింగ్ ఏజంట్లు స్పష్టంగా అభిప్రాయపడేందుకు ఆస్కారమిస్తున్నదని శ్రీ రాజనారాయణ్ తన దరఖాస్తులో ఆరోపించారు.

ఈ దరఖాస్తును పురస్కరించుకుని శ్రీమతి ఇందిరాగాంధీకి అనుకూలంగా పడిన బాలట్‌పత్రాలలో 600 శ్రీ రాజనారాయణ్‌కు పడిన వోట్లలో 200 బాలట్ పత్రాలు తనిఖీ చేయవలసిందిగా న్యాయమూర్తి ఆదేశించారు. నిన్న ఈ ప్రాథమిక తనిఖీ, వాద ప్రతివాదులకు చెందిన న్యాయవాదుల సమక్షంలో జరిగింది. అనంతరం బాలట్‌పత్రాలు మొత్తం తనిఖీ చేయవలసిందిగా ఉత్తర్వు జారీచేయడం న్యాయబద్ధమని తాను నిర్ణయిస్తున్నట్టు న్యాయమూర్తి ప్రకటించారు.

ఎన్నికల సమస్యలకు చెందిన వ్యాజ్యాలను సమస్యలలో గీటురాయిగా బాలట్ పత్రాల తనిఖీ చేయడం జరిగిందని, ఎలక్ట్రిక్ స్విచ్చులతో శ్రీమతి గాంధీకి అనుకూలంగా పడిన బాలట్ పత్రాలు ఎలా చూపుతాయో తనిఖీ చేయడం జరిగిందని, అలాగే నాలుగు పెట్టెలలోని శ్రీ రాజనారాయణ్‌కు అనుకూలంగా పడిన బాలట్ పత్రాలు ఎలా చూపుతాయో తనిఖీ చేయడం జరిగిందని, అలాగే నాలుగు పెట్టెలలోని శ్రీ రాజనారాయణ్‌కు అనుకూలంగా పడిన బాలట్ పత్రాలు ఎలా చూపుతాయో తనిఖీ చేయడం జరిగిందని న్యాయమూర్తి చెప్పారు.

తర్వాత శ్రీమతి గాంధీకి అనుకూలంగా పడిన 600 వోట్లు తనిఖీ చేయడం జరిగిందని వాటి ఆరోపించిన విధంగా ముద్రలు యంత్రం ద్వారా వేయబడినవని దానికి రుజువు లేవు కనుకనే దని న్యాయమూర్తి అన్నారు.

తర్వాత యీబాలట్ పత్రాలను స్వయంగా తనిఖీ చేసుకోవలసిందిగా శ్రీ రాజనారాయణ్ తరపు న్యాయవాదులను న్యాయమూర్తి కోరారు. వారుకూడా తమ ఆరోపణకు ఆధారాలను చూపలేక పోయారు.

ఈ పరిస్థితులలో శ్రీ రాజనారాయణ్‌కు అనుకూలంగా పడిన బాలట్ పత్రాలను తనిఖీ చేయడం అనవసరమని భావించబడింది.

ఢిల్లీ హైకోర్టులో మధోక్, గుప్తాల దావా త్రోసివేత

బాలెట్‌పత్రాల సమస్య

న్యూఢిల్లీ, నవంబరు 15: పార్లమెంటుకు యిటీవల జరిగిన మధ్యంతర ఎన్నికలలో బాలెట్ పత్రాలపై రసాయనాలు ప్రయోగించి యంత్రాలతో గుర్తులు వేయడం జరిగిందని యిద్దరు జనసంఘ నాయకులు చేసిన ఆరోపణను ఢిల్లీ హైకోర్టు నేడు త్రోసివేసింది.

దక్షిణ ఢిల్లీ నియోజకవర్గం నుంచి, నజఫ్ నుంచి ఎన్నికైన శ్రీ శశిభూషన్ (కొత్త కాంగ్రెసు), శ్రీ ఎ. ఎస్. దావ్లా (కొత్త కాంగ్రెసు) ల ఎన్నికలు చెల్లవని దావా వేసిన శ్రీ బలరాజ్ మధోక్ శ్రీ కె. ఎల్. గుప్తా పై ఆరోపణ చేశారు

ఆ రెండు నియోజక వర్గాలకు చెందిన బాలెట్ పత్రాలలో కొన్నింటిని తనిఖీచేసిన అనంతరం న్యాయమూర్తి తమ తీర్పును ప్రకటిస్తూ, దరఖాస్తుదారులు ఆరోపించిన లక్షణాలు ఆ పత్రాలపై లేవని, యిక యింతటితో వాటి తనిఖీ ముగిసినట్లేనని అన్నారు. దీనిపై యింకా సాక్ష్యం చూడడానికి ఆయన అనుమతి నిరాకరించారు.

మధ్యంపూర్ వద్ద రైలుమార్గం పేల్చివేత

పాక్ ఏజంట్ల విధ్వంసకాండ

బసిర్హట్ నవంబరు 16: నిన్న తెల్లవారు జామున పాకిస్తానీ ఏజంట్లు జరిపిన విధ్వంసకాండల కారణంగా బసిర్హట్ సబ్–డివిజన్‌లోని మధ్యంపూర్ సమీపంలో రెండు చోట్ల రైలు పట్టాలు పేల్చి వేయబడినవి. ఒక ఫ్యూనింజను రైలు ఇంజను దెబ్బ తిన్నది.

నిన్న తెల్లవారు జామున 4–45 గంటలకు హసన్‌బాద్–భగీర్హట్ రైలు బసిర్హట్ స్టేషన్‌ను సమీపిస్తుండగా రెండు పేలుడు అను రైలు డ్రయివరు విన్నాడని రైలు ముందు వైపు హెడ్ పైపు ఈ పేలుడు వల్ల దెబ్బతిన్నదని రెండు చోట్ల రైలుబండ్లు పేలిపోయినవని సీల్దా రైల్వే పోలీస్ సూపరింటెండెంటు చెప్పారు. సంగోక చోట మరొక పేలుడు పదార్థం కూడా కనిపించిందని ఈ సంఘటనలలో ఎవరూ గాయపడలేదనిఆయన అన్నారు.

బ్రిటన్ వస్త్ర దిగుమతుల ప్రత్యేక సదుపాయం: భారత్ పునరాలోచన

రాజ్యసభలో మంత్రి శ్రీ మిశ్రా సూచన

న్యూఢిల్లీ, నవంబరు 16: కామన్వెల్త్ వస్త్రాల దిగుమతులపై 15 శాతం సుంకం అమలు జరుపాలన్న బ్రిటన్ నిర్ణయంవల్ల బ్రిటన్‌నుండి వచ్చే దిగుమతులకు ప్రస్తుతం గల ప్రత్యేక సదుపాయాల విషయం భారత్ పునః పరిశీలిస్తుందని విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా సూచించారు.

1939 భారత–బ్రిటన్‌ల వాణిజ్య ఒప్పందాన్ని త్రోసివేయాలన్నతన నిర్ణయాన్ని పునఃపరిశీలించే బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదన విషయం భారత ప్రభుత్వానికి తెలియదని రాజ్యసభలో శ్రీ జ. పి. యాదవ్ లిఖితరూపకు సమాధానం చెప్పుతూ మంత్రి చెప్పారు.

వస్త్రాల దిగుమతులపై 15 శాతం సుంకం అమలు చేసిన మేరకు భారతదేశం నుండి బ్రిటన్‌కు ఎగుమతి చేసే వస్త్రాల వ్యాపారం దెబ్బతింటుందని శ్రీ మిశ్రా అన్నారు.

సభ్యులు, తూర్పు యూరప్‌దేశాల మార్కెట్‌లలో పోటీకి నిలబడడానికి సిద్ధంగా ఉండే విధంగాను మన వస్త్రపరిశ్రమ పనితీరులో ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు.

బ్రిటన్‌కు ఎగుమతి చేసే వస్త్రాల విషయంలోనే ఆ సుంకం వర్తిస్తుంది కాని సిగతా వాటి విషయంలో వర్తించదని శ్రీ ఎన్. ఎన్. భండారీకి చెప్పారు. యూరప్ కామన్ మార్కెట్ ప్రవేశం బ్రిటన్ కోరడంలో తమకు అభ్యంతరం ఏమీ లేదని, అయితే భారత దేశంనుండి వచ్చేవస్త్రాల దిగుమతులకు గల ప్రత్యేక సదుపాయాన్ని నిలుపుదల చేయాలనడమే తమకు అక్కడపరమైన అంశంగా ఆయన పేర్కొన్నారు.

వారు మన దిగుమతులకు ఆధిక్యత కల్పిస్తున్న సమకూర్చకపోతే వారు ఎలాంటి ఇబ్బందులకు సంబంధించిన సౌకర్యాలు అనుభవించగలరని శ్రీ మిశ్రా శ్రీ లోకేష్ ధమ్రా ప్రశ్నకు సమాధానం చెప్పుతూ అన్నారు.

15 శాతం సుంకంలేకుండా తోడ్పడుతుందని బ్రిటన్ వస్త్రవ్యాపారస్తులు కూడా భావించడం లేదని శ్రీ మిశ్రా చెప్పారు.

బ్రిటన్‌కు వస్త్రాల ఎగుమతుల తగ్గింపు వల్ల ముప్పుపడుతుందని పరిశ్రమలు ప్రత్యామ్నాయ మార్కెట్‌లు అన్వేషించడంలో పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టిసారించిందని అన్నారు. ఉత్పత్తిని పెంచు రకాలుగా కూడా సాగిస్తారు.

బరోపా అర్థిక సమితిలో బ్రిటన్ చేరిన పిదప ఇతర విదేశీ వాణిజ్యం పై ప్రభావం పడకుండా శ్రీ ఎన్. ఎన్. భండారీ ప్రశ్నించారు. వస్త్రాలు మినహా బ్రిటన్‌కు ఎగుమతి చేసే ఇతరవస్తువులపై వాటి నిలుపుదలలో అది ప్రభావాన్ని కలుగచేయలేదని శ్రీ మిశ్రా అన్నారు. తన ఎగుమతి వాణిజ్యాన్ని పటిష్ఠంగా నిలబెట్టడానికి బరోపా ఆర్థిక విపణి రాజ్యాలలో ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్ యత్నిస్తున్నదన్నారు.



శ్రీకాకుళంలో పాటశాల సేవింగ్స్ బ్యాంకు

శ్రీకాకుళం, నవంబరు 16 : పాటశాల సేవింగ్స్ బ్యాంకుకు నేషనల్ సేవింగ్స్ రీజనల్ డైరెక్టరు శ్రీ కె. గనేశన్ ప్రారంభోత్సవం చేశారు. 150 మంది విద్యార్థినులు ఈ పథకంలో చేరారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సి. గ్రేస్ స్వాగతం చెప్పారు. శ్రీమతి హైమవతి శ్రీనివాసరావు, కుమారి సి. సీత, శ్రీ పి. శ్రీరాములు ప్రసంగించారు.

విద్యార్థినులకు శ్రీ గనేశన్ పాస్ బుక్ అందజేశారు. శ్రీమతి జి. సీత వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

ఆరోగ్యంగా వుండేందుకుమార్గదర్శకులు

డా. రాయ్ (Govt. Regd.) స్పెక్ స్పెషలిస్ట్

(గుంటూరు నివారణనిపుణులు) సంప్రదించు వేళలు: ఉ.8-1, సా.4-9.30

రాయ్ మెడికల్ హాల్

అలంకార్‌టాకీస్ ఎదుట, విజయవాడ-3

బంగ్లా సమస్య భారత్ పాక్‌ల మధ్య సమస్యగా అరబ్ దేశాల భావం

కైరో, నవంబరు 16 : ఇజ్రాయిల్‌తో పోరాటం విషయంలో తమలో పలు విభేదాలతో సతమత మవుతున్న అరబ్ రాజ్యాలు భారత్ పాకిస్తాన్‌లు శాంతియుత వైఖరిని అవలంబించాలని విజ్ఞప్తి చేశాయి.

పశ్చిమ ఆసియా సంక్షోభం విషయంలో అరబ్ దేశాల మధ్యగల విభేదాలను పరిష్కరించుకోవటానికి అరబ్ దేశాల విదేశాంగమంత్రులు యిక్కడ అత్యవసర సమావేశాన్ని జరుపుతున్నారు. తమ మధ్య గల విభేదాలను పరిష్కరించుకొనటానికి శాంతియుత పద్ధతులను అవలంబించవలసిందిగా భారత పాకిస్తాన్ దేశాలకు విజ్ఞప్తి చేయవలసిందిగా వారు అరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి డా. హుస్సమనాకు ఆదేశాలు జారీ చేశారు.

ఆర్డినెన్సుల జారీ ప్రజాస్వామ్య విరుద్ధం

రాజ్యసభలో ప్రతిపక్షాల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు16: కొత్త చట్టాలు విధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సులు జారీ చేయడం పార్లమెంటరీ విధానానికి విరుద్ధమని అందున పార్లమెంటు సమావేశం ప్రారంభమైన రోజునుంచే ఆర్డినెన్సులు అమలులోకి వస్తున్నట్లు ప్రకటించడం గర్హనీయమని నిన్న రాజ్యసభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ఇకముందు చట్టాలను విధించే ఆర్డినెన్సులను జారీ చేయదలచినప్పుడు ప్రతిపక్ష సభ్యులం తెలిపిన అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవలసి వుంటుందని రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ బి. డి. ఖోబర్‌గడే అన్నారు.

ఆర్డినెన్సుల ద్వారా ప్రజలపై చట్టాలు విధించే పద్ధతిని శ్రీయుతులు గౌరి ముఖర్జీ (సోషలిస్టు పార్టీ) భూపేష్‌గుప్తా (సి. పి. ఐ.) ఎల్. కె. అద్వాని (జనసంఘం) ఎమ్. ఎస్. గురుపాదస్వామి (సంస్థా కాంగ్రెసు), లోక్‌నాథ్ మిశ్రా (స్వతంత్ర, నిరేన్ ఘోష్ (మార్క్సిస్టు), తిల్లాయ్ విల్లాలన్ డి. ఎం. కె. లు నిశితంగా విమర్శించారు.

ఈ ఆర్డినెన్సులు నిరంకుశంగా వున్నవని ప్రజా వ్యతిరేకమైనవని, భారత్‌లోని పార్లమెంటరీ ప్రజా స్వామ్యంలో గత 20 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి సంఘటన జరగలేదని శ్రీ భూపేష్‌గుప్తా విమర్శించారు.

శ్రీ ఎల్. కె. అద్వాని మాట్లాడుతూ పార్లమెంటు సమావేశం కాని మూడు నెలల వ్యవధిలో 13 ఆర్డినెన్సులు జారీ కావడం అపూర్వ సంఘటన అని ఈ విధంగా ప్రభుత్వం ఆర్డినెన్సులు జారీ చేయడాన్ని మొదటి లోక్ సభ సభాపతి స్వర్గీయ జి. వి. మావ్లంకర్ నిశితంగా విమర్శించిన విషయాన్ని సభవారికి గుర్తు చేశారు.

ఆర్డినెన్సుల ప్రభుత్వం

ఇందిరాగాంధి ప్రభుత్వం పార్లమెంట అధికారాన్ని తోసిరాజని ఆర్డినెన్సుల ప్రభుత్వంగా తయారవుతున్నదని శ్రీ లోక్‌నాథ్ మిశ్రా నిశితంగా విమర్శించారు.

ప్రభుత్వ ఉద్దేశాలు మంచివే అయితే ధరలను అరికట్టడానికి ఆర్డినెన్సులు ఎందుకు జారీ చేయదని శ్రీ ఎస్. జి. గోరే పి. ఎస్. పి. నూటిగా ప్రశ్నించారు.

సభ నాయకుడు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ప్రతిపక్ష సభ్యుల విమర్శకు సమాధానమిస్తూ, దాదాపు కోటిమంది శరణార్థులు మన దేశానికి రావడంవల్ల అసాధారణ పరిస్థితి ఏర్పడి, అత్యవసర స్థితి నెలకొన్నదని, అందుచేతఅత్యవసర ప్రాతిపదిక పైనే ప్రభుత్వం ఈ ఆర్డినెన్సులను జారీ చేయవలసి వచ్చిందని అంతే తప్ప పార్లమెంటు పట్ల ప్రభుత్వానికి అగౌరవం లేదని చెప్పారు.

అప్పుడు భూపేష్‌గుప్తా, ఎల్. కె. అద్వానిలు లేచి మంత్రి ఈ ఆర్డినెన్సులను ప్రతిపాదించడానికి ముందు విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని సభాధ్యక్షుని కోరారు.

లోక్‌సభలో వరకట్న బిల్లుల రూపంలో ఆర్డినెన్సులను ప్రతిపాదించవచ్చునని శ్రీ మహావీర్ త్యాగ సంస్థా కాంగ్రెసు సూచించారు.

ఆర్డినెన్సులను జారీ చేసే ముందు ప్రతిపక్షాల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకోవాలని సభ ఉపాధ్యక్షుడు శ్రీ ఖోబర్‌గడే ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ రూలింగు ఇచ్చిన తర్వాత, ఆర్డినెన్సులను మంత్రి ప్రతిపాదించడానికి సభ్యులు అనుమతించారు.

——o:o——

తూర్పు బెంగాల్‌లో వైద్యులు, ఇంజనీర్లపై ఆంక్షలు

ఢాకా, నవంబరు 16: తూర్పుబెంగాల్‌లోని వైద్యులు, ఇంజనీర్లు దేశం విడిచి వెళ్ళడాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం నేడు నిషేధించింది.

సాహిత్యపు విలువలు మూకుమ్మడి మదింపు

చైతన్య భారతి వార్షికోత్సవ ముగింపు సమావేశంలో డాక్టర్ జి. వి. కృష్ణ వు హెచ్చరిక

విజయవాడ, నవంబరు 16 : ఉత్తమ సాహిత్య విలువలను మూకుమ్మడిగా మదింపు చేయటానికి వీలులేదని ఎవరికి వారు చదువుకొని రసానుభూతిని పొందినప్పుడే అది ఉత్తమ కావ్యమని నిర్ణయించుకోవలసి వుంటుందని మొన్న సాయంత్రం చైతన్య భారతి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమ ముగింపు సమావేశానికి అధ్యక్షత వహించిన డా: జి. వి. కృష్ణారావు (విజయవాడ రేడియో) ఉద్ఘాటించారు.

నాలుగు కాలాలపాటు నిలిచిందే ఉత్తమ సాహిత్యం అని కూడా అనుకోవటం లేదని, నాటకసాయని రచనలు కొన్ని, ఎర్రాప్రగడ రామాయణం యీ నాడు కనిపించటం లేదన్నారు. కనిపించినంతమాత్రాన అవి ఉత్తమ కావ్యాలు కాదనగలమా అన్నారు. ఆ మాటకొస్తే భాసుని రచనలు 1917 దాకా బయటికి రాలేదన్నారు. కొన్ని కొన్ని తక్కువ రకపు రచనలుకూడా అనేక కారణాలవల్ల నాలుగు కాలాల పాటు నిలిచివుండవచ్చునని అంతమాత్రాన వాటిని ఉత్తమ సాహిత్యం అని చెప్పటానికి వీలులేదన్నారు.

ఈ ముగింపు సమావేశంలో ప్రసంగించిన శ్రీ నండూరి రామమోహనరావు, 20 సంవత్సరాల క్రితం తమకు సాహిత్యంపై నిర్దుష్టమైన అభిప్రాయం వుండేదని, కాని యీ నాటి సాహిత్యంపై తమకింకా నిర్దుష్టమైన అభిప్రాయం ఏర్పడలేదని విశదం చేశారు.

దేశంలో అనేక రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి వస్తే బూతల స్వర్గం నిర్మిస్తామని చెప్పినట్లుగానే సాహిత్య రంగంలో కూడా అనేక సిద్ధాంత వాదులు తమ సిద్ధాంతాలే అభివృద్ధి కరమైనవని యితరములైన వన్నీ అభివృద్ధి నిరోధకములని ప్రచారం చేస్తున్నారు. నేడు సాహిత్య సిద్ధాంతాలు బజార్లో పడి రాద్ధాంత పడిపోతున్నయన్నారు.

ఒక వర్గం శ్రేయస్సుకు ఆ వర్గంవారే రచన చేయనక్కరలేదని, మధ్య తరగతికి చెందిన మార్క్స్, ఏంజల్సు తమ వర్గంకాని శ్రామిక వర్గం కోసం రచనలు చేశారన్నారు. వర్గాతీతమైన మానవత్వపు లోతులు వికసింపజేసి హృదయాలకు హత్తుకునే రచనే ఉత్తమ సాహిత్యం అని తమ అభిప్రాయాన్ని ప్రకటించారు. తరువాత శ్రీ సి. వి. డి.వి ప్రసాదరావు ప్రగతిపథం నాటిక నిర్వహించారు.

అంతకుముందు మహిళా రచయితల సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న యిద్దరు రచయిత్రులు శ్రీమతులు హేమలతా లవణం, వాసిరెడ్డి కాశీరత్నంగారలు సాహిత్యంలో లింగభేదాన్ని పాటించటం సమంజసం కాదన్నారు. పురుషులు రచించినా, స్త్రీ రచించినా రచన అంతా సమాజ పరమయినదని, రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరివర్తనలతో కూడిన సమాజ ప్రభావం ప్రతి రచయిత మీద వుంటుందన్నారు. ఇటీవల అనేకమంది మహిళలు రచనలు సాగిస్తున్నారని ఆ రచనలు బహుళ ప్రచారంలో వుంటున్నాయనో ఏమో కొంత మంది పురుషులుకూడా స్త్రీల పేర్లతో రచనలు సాగించి పత్రికలలో ప్రకటింపజేస్తుకుంటున్నారన్నారు.

మహిళలలో యింకా చైతన్యం రావాలి పురుషులలోపాటు సమానంగా అన్ని రంగాలలో పాలొనాలని వారు పేర్కొన్నారు. అందుకు స్త్రీలు సభలకు ఎక్కువగా రావాలని, అలా వచ్చేందుకు వరుసగా అయిదారు సభలకు పురుషులు యింట్లో కూర్చుని అన్నం వండుతూ స్త్రీలను సభలకు పంపాలని శ్రీమతి హేమలతా లవణం సూచించారు. తరువాత అయిదారు సభలకు పురుషులు సూచించకుండానే స్త్రీలు యింట్లో వుండగలరని వారు పేర్కొన్నారు.

విశ్వజనీన సమాజ కళ్యాణమే ఉత్తమ సాహిత్య లక్షణమని ప్రేయసీ ప్రియుల గాథలతో నేటి కథాసాహిత్యం అంతా విసుగు పుట్టిస్తోందని శ్రీమతి లవణం ఆందోళన ప్రకటించారు. అట్టడుగునున్న పేదప్రజల జీవితాలు సాహిత్య వస్తువులు కావాలని సూచించారు.

శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం అనేకమంది ప్రాచీన ఆధునిక కవుల రచనలలో విలువలను దృష్టాంతీకరించారు.

అంతకుముందు సాహిత్యంలో కొత్త తరంపై జరిగిన సదస్సులో శ్రీయుతులు కవుమిది, కె. రాజేశ్వరరావు, సి. సుందరరామశర్మ, జె. నారాయణశర్మ, కుమారీలు లలిత పానుమాయమ్మ పాల్గొన్నారు.

నాటికల సదస్సులో శ్రీయుతులు కవులూరి వెంకటేశ్వరరావు, సత్యం శంకరమంచి, విన్నకోట రామప్రసంతులు, మైత్రేయ పాల్గొన్నారు. సినిమాపై సదస్సులో శ్రీయుతులు రెంటాల గోపాలకృష్ణ, కొమ్మూరి వేణుగోపాలరావు, కాట్రగడ్డ నరసయ్య పాల్గొన్నారు. శ్రీ డి. వి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

కార్యోద్యోగులు

విజయవాడ, నవంబరు 16: చైతన్య భారతికి శ్రీయుతులు పెద్దిభోట్ల సుబ్బరామయ్య అధ్యక్షులు, మల్లిక్, సి. వి. డి.వి. ప్రసాదరావు ఉపాధ్యక్షులు, గుమ్మిడి దినకరరావు కార్యదర్శి, వి.వి.ఎస్. మూర్తి సహకార్యదర్శి, ఎస్. ఎస్. శర్మ కోశాధికారి గార్లుగా ఎన్నికైనారు. శ్రీయుతులు ఉమారాజేశ్వరరావు, మైత్రేయ, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, కె. ఉమాపతి, కె. వెంకటేశ్వరరావు, కె. పరమేశ్వరరావు, ఎస్. రవీంద్రదత్తగారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

కొవిలిపాటి విజయలక్ష్మి రాసిన "విధి విన్యాసాలు" నవల ఆధారంగా నిర్మించబడిన చిత్రం! చూడండి!

నిజంగా నీకోడుమీద కోపం, తాపం, పలుపారు, గిపారు ఇలాంటివేమైనా వున్నాయా అని యీ మధ్య తగ్గట్టు చేస్తున్నాను. కాని కదలడేమనిపి, అసలు మనిషేనా అని!

సత్యచిత్ర సమర్పణ

శ్రీమతి కమలాదేవి సమర్పణ

కె. ప్రకాశరావు దర్శకత్వం

నిర్మాతలు సత్యనారాయణ, సూర్యనారాయణ

తాసిల్దారుగారి అమ్మాయి

LAKSHMI SOUND

లక్ష్మీ పిక్చర్స్

సాలంకృత్రిబ్యూటర్స్: లక్ష్మీకంబైన్స్

పద్మ ఆర్టుబలది

కూతురు-కోడలు

వినోదభరితమైన చక్కనికుటుంబ చిత్రం!

గుటుగుటుకు వేషాలు మార్చి మోసాలు చేసే విజయులలిత ఎవరు? చూడండి!

శ్రీదేవి

Geetha

డిప్టెరెక్స్ యస్.పి.

ప్రత్యేకంగా లద్దె పురుగులను నాశనం చేస్తుంది. (ఇతర చీడలను కూడా నివారిస్తుంది)

డిప్టెరెక్స్ యస్.పి. వాడడానికి తక్కువ విషప్రమాణం కలది. అయినను లద్దె పురుగులను వెంటనే చంపుతుంది.

ప్రతి ప్యాక్‌తోవున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడితే మందు నిలువ సమస్యలుండవు.

డిప్టెరెక్స్ యస్.పి.

అతి కష్టమైన లద్దె పురుగులను కూడా వెంటనే చంపుతుంది.

Dipterex SOLUBLE POWDER INSECTICIDE POISON

BAYER (INDIA) LIMITED, P.O. Box 1170, BOMBAY-20

BAYER నాణ్యతగల బేయర్

(760)

ఎ.ఐ.ఆర్ వార్తలు

వినండి—ప్రతి గంటా

నేడు అది చాలా ప్రయోజనకరమైన అలవాటు



ధర రూ. 160/- మాత్రమే.

ఎక్స్‌టెన్షన్ సుంకంతో సహా. ఇతర పన్నులు అదనం.

పై

మర్ఫీ మ్యూజిక్ మాస్టర్ ట్రాన్సిస్టరు

రేడియో చాలా తేలిక అయినది మరియు తీసుకొని పోవుటకు వీలైనది. మీరు దానిని సులువుగా ఇంటి నుంచి ఆఫీసుకు తీసుకు పోగలరు—ఎక్కడికైనా, ఎప్పుడైనా సరే మీ ఇష్టప్రకారం.

అది మీకు సర్వప్రపంచక స్టేషన్లు అంద చేస్తుంది. (మీడియం లేక్ షార్ట్ వేవ్ బ్యాండ్ల పై). అది చక్కని శక్తివంతమైన పనితనం గలది; నిరాటంకంగా పనిచేస్తుంది.

మీ సమీపంలోని మర్ఫీ డీలరును సంప్రతించండి.

SIMOES/MU/6/TEL

పట్టణాలలో గృహ వసతిసమస్య పరిష్కారం

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 16: వర్తమాన దేశాలలో పట్టణ ప్రాంతాలలో గృహ వసతి సమస్య పరిష్కారానికి సాహసవంతమైన ప్రణాళికను రూపొందించి నిర్ణయాత్మకంగా వ్యవహరించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు కోరారు.

ఆసియా, పశ్చిమ పసిఫిక్ కంట్రాక్టర్ల సంఘాల అంతర్జాతీయ సమాఖ్య నాలుగు రోజుల సభకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు. ఈ సంఘం నవంబర్ 18న స్వల్ప ఖర్చుతో నిర్మించే గృహాల పై గోష్ఠిని కూడ నిర్వహిస్తున్నది.

తైవాన్ మినహా 13 సభ్యదేశాల ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటున్నారు. భారత్‌లో ఇది జరగడం ఇదే ప్రథమం.

నగరాలలో మురికి పేటలు పెరగడం మానవ హృదాతనానికి సవాలు అని రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రపతి ఇటీవల సింగపూర్‌లో పర్యటన జరిపిన సందర్భంలో అక్కడి ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో గృహ వసతి సమస్యను ఉత్సాహంతో పరిష్కరిస్తున్న తీరును గమనించారు. ప్రతి 30 నిమిషాలకు ఒక వసతి భవనం అక్కడ ఏరు నిర్మిస్తున్నట్లు తెలుసబడింది. స్వల్ప ఖర్చుతో గృహ నిర్మాణం పై కొన్ని ప్రయోగాలను కూడా తాను తిలకించానని శ్రీ గిరి అన్నారు.

నేడే

రీగల్ టాకీస్ - హైద్రాబాద్

జగపతి ఆర్ట్ పిక్చర్స్

దసరాబుల్లోడు

(పూర్ణారంగుల చిత్రం)

నిర్మాత-దర్శకుడు: వి.బి.రాజేంద్రప్రసాద్ B.A.

పాటలు-మాటలు; ఆచార్య ఆత్రేయ సంగీతం: కె.వి.మహాదేవన్ ఫొటో: ఎస్.వెంకటరత్నం

45 వ వారం

లక్ష్మీ పిలింస్

విజ్ఞుల ప్రశంసలతో, పత్రికా లోకం నీరాజనాలతో క్రిక్కిరిసిన ప్రేక్షకులతో తెలుగుదేశాన్ని ఆనంద డోలికల్లో ముంచెత్తుతున్న చిత్రం!

7 వ వారం

డి.వి.యస్. ప్రొడక్షన్స్

చిన్ననాటి స్నేహితులు

నిర్మాత: డి.వి.యస్.రాజు

దర్శకత్వం: కె.విశ్వనాథ్ B.A.



తారాగణం: శోభన్ బాబు, విజయశాంతి, ఏడిద శ్రీరాం, జయలక్ష్మి, వైజాగ్ ప్రసాద్, ఉషా, మైసూర్ సుబ్రహ్మణ్యం, బాలాజి, నాగభూషణం, యంగియా, విశ్వేశ్వర్

VIJAYA

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226